# మనం


/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
29-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 270
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


అశ్వయుజ మాసం, ఆదివారం, తిథి : పాడ్యమి ఉ.01.53 వరకు, నక్షత్రం: భరణి, ఉ:05.54 వరకు, వర్జ్యం: సా.04.21-05.54 వరకు, దుర్ముహూర్తం: సా.04.11-04.56 వరకు, రాహుకాలం: సా.04.16-05.42 వరకు



## రాహుగ్రస్త చంద్రగ్రహణం

తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాలు మూసివేత

తిరిగి ఆదివారం ఉదయం తెరుచుకోనున్న ఆలయాలు

వివరాలు.. 11లో

## యువతకు శిక్షణ..



### ఉద్యోగ కల్పన రోజ్‌గార్ ఘనం: ప్రధాని

### 51,000 మంది యువతకు వివిధ రంగాలలో ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** దేశంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలు విధాలుగా ఉద్యోగాల అవకాశాలు కల్పించినట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సాంప్రదాయక రంగం, ఇదే విధంగా ఎదుగుతున్న రంగాలైన పునరుత్థాన ఇంధనం, రక్షణ పరిశ్రమలు, ఆటోమేషన్ల ద్వారా ఉద్యోగావకాశాలు బాగా మెరుగుపడ్డాయని ఆయన వివరించారు. ఇక్కడ శనివారం జరిగిన రోజ్‌గార్ కార్యక్రమంలో ప్రధాని మోడీ దాదాపు 51,000 మంది ..మిగతా 2లో

## సిగ్గుగా ఉంది



### భారత జాతీయతకే తీరని అవమానం..

### ఆ వార్త విని షాక్కు గురయ్యా

### కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** ఇజ్రాయెల్-హమాస్ వివాదంపై ఐక్యరాజ్యసమితి తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సత్యం, అహింస అనే ధర్మాలకు ప్రతీక అయిన భారత దేశం దీనికి దూరంగా ఉండటం సిగ్గు చేటు అంటూ మోదీ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ఈ వార్త విని షాక్‌కు గురైనట్టు చెప్పారు. ఈ మేరకు ఆమె ..మిగతా 2లో



### కేసీఆర్.. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా

# మీరు కర్ణాటకకు రండి

మేం ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామో లేదో చూపిస్తాం : డీకే

కేసీఆర్ ఇచ్చిన హామీలు ఈ పదేళ్లలో నెరవేరాయా?

మీ ఆకాంక్షలు నెరవేర్చాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పట్ల కృతజ్ఞత చూపాలి

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

వివరాలు.. 2లో

### నువ్ మింగిన లక్ష కోట్లు కక్కిస్తాం

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



## కాంగ్రెస్ అంటే నయవంచన

బీఆర్ఎస్ అంటే ఒక నమ్మకం..

సీఎం కెసిఆర్ సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు

మంత్రి సత్యవతి రాథోడ్

వివరాలు.. 11లో



## తెలంగాణ కోసం పోరాడిన పొన్నంను గెలిపించాలి

గడప గడపకు ఆరు గ్యారంటీలు ప్రచారం చేయాలి

కేసీఆర్ మోసాలను ప్రజలకు వివరించాలి

ప్రతి బూత్‌లో కమిటీ వేయాలి

ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్

పోలీసులతో దాడి చేపించిన ఎమ్మెల్యే మనకొద్దు

ప్రజల కష్టాలు పోవాలంటే కాంగ్రెస్ గెలవాలి

అల్గిరెడ్డి భవిష్యత్తు బాధ్యత నాదే

హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్

వివరాలు.. 3లో



### మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ కుట్ర

ముఖ్యమంత్రి సిద్దరామయ్య

**బెంగళూరు, అక్టోబర్ 28 :** కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి ఆపరేషన్ కమల పేరిట బిజెపి కుట్ర పన్నుతోందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆరోపించారు. బిజెపి కుట్రలు ఫలించే ప్రసక్తి లేదని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపి ప్రలోభాలకు లొంగబోరని ఆయన స్పష్టం చేశారు. 2019లో కాంగ్రెస్-జెడిఎస్ ప్రభుత్వం కూలిపోవడానికి కారణమైన బృందమే ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల నగదు, మంత్రి పదవిని ఆశచూపుతున్నాయంటూ మాండ్య నుంచి మొదటిసారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గౌడ (రవి గనిగ) చేసిన ఆరోపణలను ముఖ్యమంత్రి సిద్దరామయ్య శనివారం ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను ఇప్పటికే ఆ బృందం సంప్రదించిందని, ఇందుకు సంబంధించిన వీడియోలను తాను త్వరలోనే ..మిగతా 2లో

## తుమ్మలవన్నీ అబద్ధాలు

### నువ్వు నిజాయితీపరుడవైతే పామాయిల్ తోటలెక్కడివి

### కేసీఆర్‌తో పోల్చుకునే స్థాయా నీది..?

### తుమ్మలపై మంత్రి పువ్వాడ ఫైర్



**ఖమ్మం, అక్టోబర్ 28 (మనం న్యూస్):** ఈ జిల్లాలో ఇద్దరు నాయకులు పార్టీకి ఏమి చేశారు అనేది సీఎం కేసీఆర్ నిన్న స్పష్టంగా చెప్పారు. నువ్వు పార్టీకి చేసిన మేలు ఏమిటి అని ప్రశ్నించారు..? పదవుల కోసం నీచ స్థితికి పోతూ కేసీఆర్‌పై మాట్లాడడం సిగ్గు చేటు అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఫైర్ అయ్యారు. స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో నువ్వు లేవు. నీ మీద ఆధారపడి ప్రభుత్వం రాలేదు. అసలు జై తెలంగాణ అని ఎప్పుడైనా అన్నవా.. అన్నోడిని జైల్లో పెట్టించావని విమర్శించారు. కేసీఆర్‌కు మంత్రి పదవి ఇప్పించానని తుమ్మల పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అపజయం ఎరుగని నాయకుడు కెసిఆర్.. మీరు వరుసగా అపజయం పొందుతున్నారు. కేసీఆర్‌ని మీతో పోల్చుకుంటున్నావా అని విమర్శించారు. గతంలో మీ ఇద్దరు నాయకులు చెప్పిన వారికే టికెట్స్ ఇచ్చారు. మీ మధ్య గొడవలతో పార్టీని నట్టేట ముంచారు. మీరు మీరు కొట్టుకుని పార్టీని బద్నాం చేశారు. నా మంత్రి పదవి కోసం కందాలకు కేటీఆర్ డబ్బులు ఇవ్వడం ఏమిటి..? తెలిసి మాట్లాడుతున్నావా లేకా అజ్ఞానంతో మాట్లాడుతున్నావా..? లేక ఏదో అనాలి కాబట్టి అంటున్నవా..? కొంచెమైనా సోయితో మాట్లాడాలని సూచించారు. బాచుపల్లి మమత కాలేజ్ విషయంలో ..మిగతా 2లో

## కర్ణాటకకు వెళ్లి ఆరా తీద్దాం.. సిద్ధమా?

అక్కడి రైతులకు కరెంట్ ఇస్తున్నారో లేదో అడుగుదాం

రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్న ఆరోపణలు సరికాదు

తెలంగాణను 9 ఏళ్లలో ఎంతో మార్చాం..

ఇంత వేగంగా ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వం లేదు

బీజేపీ, కాంగ్రెస్‌ల వేలంపాట మాదిరిగా హామీలిస్తున్నాయి

మేడిగడ్డ బ్యారేజ్ ఘటనపై స్పందించిన మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనం న్యూస్):** తొమ్మిదిన్నరేళ్ల అధికారంలో రాష్ట్రంలో మార్పు చేసి చూపించామని.. రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న సమస్యలను ఒక్కసారి గుర్తుచేసుకోవాలని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల ..మిగతా 11లో

## ఎన్నికల్లో పోటీ చేయను



### పార్టీలో అవమానాలు జరిగాయి..

### అధిష్టానం పెద్దలకు ఫోన్ చేసినా ఎత్తట్లే..

### బీజేపీకి బాబు మోహన్ రాజీనామా.!

### నాకు నా కుమారుడికి మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నించారు

### సినీనటుడు, మాజీ మంత్రి పి.బాబూమోహన్

**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనం న్యూస్):** వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నేను పోటీ చేయనని, ఎన్నికల ప్రచారం చేయనని, రాజకీయాలకు దూరంగా ఉంటానని సినీనటుడు, మాజీ మంత్రి పి.బాబూమోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీకి కూడా రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధిష్టానం విడుదల చేసిన తొలి జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆసహనానికి గురైన ఆయన హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టారు. తొలి జాబితాలో తన పేరు ఎందుకు చేర్చలేదన్న విషయాన్ని పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు బండి సంజయ్‌కు ఫోన్ చేస్తే, కనీసం వారు ఫోన్ కూడా లేపకపోవడం నన్ను కలిచివేసిందన్నారు. అందోలు టిక్కెట్ విషయాన్ని పార్టీ పెద్దలను ప్రశ్నించేందుకే మీడియా ద్వారా సమావేశాన్ని పెట్టానన్నారు. నాకు టిక్కెట్ ఇవ్వడం లేదన్న విషయాన్ని పార్టీ పెద్దలు చెప్పొచ్చు కదా అని ఆయన అన్నారు. నేను పదవుల కోసం పార్టీలో చేరలేదని, పదవులు నాకు కొత్తేమి కాదన్నారు. నేనుగా ..మిగతా 2లో

## అవాకులు చెవాకులు పేల్చిన కేసీఆర్



ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదు

నాకేం పైరవీలు చేశారో, కాంట్రాక్ట్‌లు ఇచ్చారో చెప్పాలి

నెలలో 27 రోజులు ఫామ్ హౌస్‌కే పరిమితం

పాలేరు సభలో నా పేరు తలిచే దమ్ము లేదు

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 82 సీట్లు వస్తాయి

కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు.. 2లో

### నేడు మెదక్‌కు మల్లికార్జున్ ఖర్గే రాక



మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 28, (మనం న్యూస్): ఏఐసిసి అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం మెదక్ రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మెదక్ రానున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సాయంత్రం మెదక్‌కు చేరుకొని రాందాస్ చౌరస్తాలో కార్నర్ సమావేశంలో పాల్గొంటారు. ఇందుకు ..మిగతా 2లో

### విరిగిపడిన భారీ కొండచరియలు..

ప్రమాదంలో మెగాపవర్ ప్రాజెక్ట్! 2

### మంచిమాట

గెలిచే వాడికైనా, ఓడే వాడికైనా రోజులో వుండేది 24 గంటలే. కానీ గెలిచేవాడు 24 గంటలు కష్టపడుతూ వుంటాడు, ఓడేవాడు ఆ 24 గంటలు ఎలా కష్టపడాలా అని ఆలోచిస్తూ కూర్చుంటాడు.

శుభోదయం

## మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

బయటపెడతానని రవికుమార్ ప్రకటించారు. దినిపై సిద్ధరామయ్య స్పందిస్తూ తాను రవికుమార్తో ఇప్పటివరకు మాట్లాడలేదని, అయితే తమ ప్రభుత్వాన్ని కూల్చడానికి ఆపరేషన్ కమల పేరిట బిజెపి ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తన వద్ద సమాచారం ఉందని చెప్పారు. ఆపరేషన్ కమల వలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చిక్కుకోబోరని, బిజెపి పన్నాగాలు సాగబోవని ఆయన స్పష్టం చేశారు. కాగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టడానికి జరుగుతున్న కార్యకలాపాలలో మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప మాజీ పిఎ, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జెడిఎస్ తరపున పోటీ చేసి ఓటమిపాలైన వ్యక్తి ఉన్నారంటూ కూడా రవికుమార్ ఆరోపించారు. ఇలా ఉండగా రవికుమార్ ఆరోపణలపై డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా స్పందించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చడానికి ఒక పగడ్బందీ వ్యూహాన్ని బిజెపి రచిస్తోందని, అయితే అది ఫలించే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరి ప్రవర్తన తమకు తెలుసునని, రవికుమార్ ఒక యువ నాయకుడి పేరు చెప్పారని, కాని ఇందులో పెద్ద తలకాయలు కూడా ఉన్నాయని, వారి కుట్రలు ఫలించబోవని ఆయన తెలిపారు.

## విరిగిపడిన భారీ కొండచరియలు..

గువాహటి, అక్టోబర్ 28 : ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్‌ను ప్రకృతి విపత్తులు బెంబేలెత్తిస్తున్నాయి. ఇటీవల అస్సాంలో వచ్చిన వరదల నుంచి అక్కడి ప్రజలు తేరుకోక ముందే.. పొరుగు రాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్లో నిర్మాణంలో ఉన్న డ్యామ్‌కు సమీపంలో శుక్రవారం భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీని ప్రభావం అస్సాంపైనా పడింది. కొండచరియలు విరిగిపడటంతో రెండు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న జలవిద్యుత్ ప్రాజెక్టు ప్రమాదంలో పడింది. డ్యామ్‌కు కేవలం 300 మీటర్ల దూరంలోనే కొండచరియలు విరిగిపడటంతో అస్సాం వైపు ప్రవహించే సుబాన్సిరి నదికి నీటిని మళ్లించే సొరంగం మూసుకుపోయింది. దీంతో నదీప్రవాహం ఒక్కసారిగా తగ్గిపోయింది. కొండచరియలు విరిగిపడుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. సుబాన్సిరిపై నిర్మించిన దిగువ జలవిద్యుత్ కేంద్రానికి కేవలం ఒకే ఒక్క సొరంగం ద్వారా మాత్రమే నీరు సరఫరా అవుతోంది. మొత్తం 5 సొరంగాలు ఉన్నప్పటికీ.. ప్రకృతి విపత్తుల కారణంగా గతంలోనే 4 సొరంగాలు మూసుకుపోయినట్లు నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) తెలిపింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ప్రాజెక్టు దిగువన ఉన్న గ్రామాల ప్రజలతో పాటు, అస్సాంలోని లఖింపూర్ జిల్లా వాసులను అధికారులు అప్రమత్తం చేశారు. నదిలో చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. నదీతీరంలోని పశువులను మేతకు తీసుకెళ్లొద్దని కోరారు.

అరుణాచల్‌ప్రదేశ్లో నిర్మిస్తున్న మెగాపవర్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ గత పదేళ్లుగా స్థానికులు పోరాటం చేస్తున్నారు. వాళ్లను ఒప్పించి ఎట్టకేలకు 2005లో ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించారు. స్థానికుల నుంచి మరోసారి వ్యతిరేకత వ్యక్తం కావడంతో 2011 నుంచి 2019 వరకు ప్రాజెక్టు నిర్మాణపనులు నిలిచిపోయాయి. రూ.20వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. గత మూడేళ్లలో నాలుగు సార్లు ఇదే ప్రాంతంలో భారీ కొండచరియలు విరిగిపడటంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం వల్లే ఇలా జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యువతకు శిక్షణ..

(మొదటిపేజీ తరువాయి)

యువతకు వివిధ రంగాలలో ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశారు. తమ బిజెపి ప్రభుత్వం, మిత్రపక్షాల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గత ఏడాది అక్టోబర్ నుంచి క్రమం తప్పకుండా రోజ్‌గార్ మేళాలను నిర్వహిస్తోందని ప్రధాని తెలిపారు. వీటి ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగ నియామకాల పత్రాలు అందించినట్లు గుర్తుచేశారు. యువత ప్రయోజనాలకు కట్టుబడి ఉంటామని, రోజ్‌గార్ మేళాలు ఇందులో భాగమని తెలిపిన ప్రధాని మోడీ యువతకు తగు నైపుణ్య కల్పన కీలక అంశం అయిందన్నారు. వారికి వృత్తి,విద్య సంబంధిత నైపుణ్య అందించడం ద్వారా అందివచ్చే అవకాశాలను చేజిక్కించుకునేందుకు అర్హులు చేయవచ్చునన్నారు.






# మీరు కర్ణాటకకు రండి

తాండూరు, అక్టోబర్ 28 (మనం న్యూస్): ఈ రాష్ట్ర ప్రజలమీద ప్రేమతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పట్ల ప్రజలు కృతజ్ఞత చూపాలని కాంగ్రెస్ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ రెండో విడత విజయభేరి బస్సు యాత్ర శనివారం సాయంత్రం వికారాబాద్ జిల్లా తాండూరు నుంచి ప్రారంభమైంది. యాత్రలో శివకుమార్ మాట్లాడుతూ.. మీ ఆకాంక్షలు నెరవేర్చాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. పదేళ్లయినా కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. మేం అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాము.. కానీ పదేళ్లయినా కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, కర్ణాటకలో 5 గ్యారంటీలను అమలు చేసామన్నారు డీకే శివకుమార్. అనుమానం ఉంటే సీఎం కేసీఆర్ కర్ణాటకకు వచ్చి చూసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పేదల గురించి ఆలోచిస్తుందన్నారు. కర్ణాటకలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహలక్ష్మి పథకం ద్వారా 1.10కోట్ల మంది మహిళలకు నెలకు రూ.2వేలు ఇస్తున్నాం. హామీ ఇచ్చిన ప్రకారం పేదలకు 10కిలోల సన్నబియ్యం కూడా ఉచితంగా ఇస్తున్నాం. కర్ణాటకలో మహిళలందరూ ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. కాంగ్రెస్ ఏదైనా హామీ ఇచ్చిందంటే.. తప్పక నెరవేరుస్తుంది. కేసీఆర్ ఇచ్చిన హామీలు ఈ పదేళ్లలో నెరవేరాయా? కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలోనూ ప్రతి మహిళకు కాంగ్రెస్ ఉచిత బస్సు ప్రయాణం అందించనుంది.

బీజేపీకి బీ టీమ్ లా బీఆరెస్ వ్యవహరిస్తోందని, కేసీఆర్.. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నానన్నారు. మీరు కర్ణాటకకు రండి మేం ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామో లేదో చూపిస్తామన్నారు డీకే శివకుమార్. తేదీ, సమయం మీరు చెప్పండి మిమ్మల్ని బస్సులో తీసుకెళ్లి నిరూపించడానికి మేం సిద్ధమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది.. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది. డిసెంబర్ 9న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని డీకే శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తరువాత కేసీఆర్ ఇక ఫామ్ హౌస్ వెళ్లి రెస్ట్ తీసుకోవాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు.

# నువ్ మింగిన లక్ష కోట్లు కక్కిస్తాం

**భూ కబ్జాలు, ఇసుక దోపిడీ దొంగను బీఆర్ఎస్ తన అభ్యర్థిగా నిలిపింది**

**రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందే**

**కాంగ్రెస్ రెండో విడత విజయభేరి బస్సు యాత్రలో రేవంత్ రెడ్డి**

తాండూరు, అక్టోబర్ 28 (మనం న్యూస్): తెలంగాణలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం వికారాబాద్ జిల్లా తాండూరు నుంచి విజయభేరి బస్సు యాత్ర మొదలైంది. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ హయాంలో తాండూరుకు నీళ్లు ఇవ్వాలని ఆనాడు సాగునీటి ప్రాజెక్టులు తెచ్చుకున్నామన్నారు. మీరు భుజాలపై మోసి గెలిపిస్తే పైలట్ రోహిత్ రెడ్డి వందల కోట్లకు అమ్ముడు పోయాడని, భూ కబ్జాలు, ఇసుక దోపిడీ దొంగను బీఆరెస్ తన అభ్యర్థిగా నిలిపిందన్నారు రేవంత్ రెడ్డి. ఎప్పుడూ ఒకరిపై ఒకరు కాలుదువ్వుకునే ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఇవాళ ఒకరి కాళ్లు ఒకరు మొక్కుకుంటుర్రు అని, కాంగ్రెస్ గెలుస్తుందని కేసీఆర్‌కు తెలిసిపోయిందన్నారు రేవంత్ రెడ్డి.. అంతేకాకుండా.. 'అందుకే ఓడిపోతే రెస్ట్ తీసుకుంటామని చెప్పిండు.. కేసీఆర్ తన ఓటమిని అచ్చంపేటలో ముందే ఒప్పుకున్నాడు. కేసీఆర్ ఓడితే నీది ఏం పొదనుకోకు. నువ్ మింగిన లక్షకోట్లు కక్కిస్తాం.. 10వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకుంటాం. కేటీఆర్..నువ్వు భూములు ఆక్రమించుకుంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగినట్లా.. కాంగ్రెస్ అభివృద్ధికి పునాదులు వేస్తే.. మీరు వచ్చి దోచుకున్నారు తప్ప చేసిందేం లేదు.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయి. డీకే శివకుమార్ గారు లక్ష 20వేల మెజారిటీతో గెలిచారు.. కొడంగల్, తాండూరు, పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి.' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఎక్కడా రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడంలేదు. కేవలం 8..9 గంటలు మాత్రమే ఇస్తున్నారు. హైదరాబాద్‌కు ఔటర్ రింగురోడ్డు, మెట్రో రైలు తెచ్చింది, మత సామరస్యాన్ని కాపాడింది కాంగ్రెస్ పార్టీనే. హైదరాబాద్ను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ ఇచ్చిన ప్రాజెక్టుల వల్లే హైదరాబాద్ ఖ్యాతి పెరిగింది. లంచాలు ఇవ్వని స్థిరాస్తి వ్యాపారులను అణిచివేస్తున్నారు. ఐదేళ్ల పాలనలో రుణమాఫీ పూర్తి చేయలేదు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 12 శాతం ఇస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం.. మైనార్టీలను మోసం చేసింది. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేవు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందే అని రేవంత్ రెడ్డి అన్నారు.

# అవాకులు చెవాకులు పేల్చిన కేసీఆర్

ఖమ్మం, అక్టోబర్ 28 (మనం బ్యూరో): పాలేరు సభలో కేసీఆర్ అవాకులు చెవాకులు పేలారని, ఆయనకు ప్రజాస్వామ్యం పేరు ఎత్తే అర్హత లేదని కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ రెండో విడత బస్సు యాత్రలో తెలంగాణ ఆవశ్యకత, అవసరం, ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత ఇబ్బంది పెట్టిందో చెప్పబోతున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం, డబ్బు మదం అనే పదాలు వాడారు.. అసలు ప్రజాస్వామ్యం అంటే అర్థం కేసీఆర్‌కి తెలుసా అని ప్రశ్నించారు. పాలేరు సభలో నీ పక్కన ఉన్న వాళ్ళు ఏ పార్టీలో గెలిచారో నీకు తెలిసే మాట్లాడారా.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది నువ్వు.. కాంగ్రెస్‌లో గెలిచిన వారిని నువ్వు చేర్చుకున్నావ్.. వాళ్ళని నువ్వు కొనుక్కుని ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతావా.. నీకు ప్రజాస్వామ్యం అనే పదం వాడే అర్హత నీకు ఉందా ప్రశ్నించారు. డబ్బు, అధికారం అనే మదంతో మాట్లాడేది నువ్వు.. నాలుగు కాంట్రాక్టులు, పైరవీలు చేసి మేము డబ్బు సమపాదించామా.. తడిబట్టలతో వస్తా. మీరు వస్తారా.. సవాల్ విసురుతున్న.. భగవంతుడు శిక్ష మీకు వేస్తాడో నాకు వేస్తాడో చూద్దాం.. తేదీ మీరు చెప్పండి నేను వస్తా సవాల్ విసిరారు. హుజురాబాద్‌లో ఈటెలను ఓడించడానికి మీరు దళితబంధు పెట్టినా మిమ్మల్ని ఓడించారు. సత్తుపల్లి, పాలేరు, హుజురాబాద్‌లోనే దళితులు ఉన్నారా.. మిగతా నియోజకవర్గాల్లో లేరా.. ఒక్కో నియోజకవర్గానికి 100 మందికి దళిత బంధు అమలు. ఇదేనా మీ చిత్తశుద్ధి అని అన్నారు. మేము గ్యాస్ 500 అంటే మీరు 400 అన్నారు. ఇదికాపీ కాదా..ఇపుడు మాత్రం మీరు రెస్ట్‌లో లేక పాలిస్తున్నారా.. 30 రోజుల్లో 27 రోజులు ఫామ్ హౌస్‌లోనే. మిగతా రోజుల్లో సొల్లు కబుర్లు, సామెతలు చెప్పడానికి కేటాయిస్తున్నారు. ప్రజా శ్రేయస్సు కోసం మీరు ముఖ్యమంత్రిగా పనిచేయట్లేదు. నేను వ్యవసాయం, కాంట్రాక్టర్లు చేసి సంపాదించా. అఫిడవిట్‌లో నా ఆస్తులన్నీ చూపిస్తున్నా. నువ్వు చూపించగలవా నీ ఆస్తి అని ప్రశ్నించారు. మీ అయ్య కోటీశ్వరుడా.. మరెలా వచ్చాయి ఇన్ని కోట్లు నీకు ప్రశ్నించారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కోట్లు సంపాదించావ్.. దేశంలో నీలాంటి పనికిరాని ముఖ్యమంత్రి లేడు.. మేడిగడ్డ మేడిపండు చందంగా ఉంది... బిఆర్ఎస్‌కు ఏటిఎం కార్డు కాళేశ్వరం ప్రాజెక్టు అని నడ్డా, అమిత్ షా అంటూనే ఉన్నారు. దేవుడే మేడిగడ్డ రూపంలో చూపించాడు. మీ పతనానికి చివరి మెట్టు మేడిగడ్డ.. సోనియమ్మ ఇచ్చి ఉండకపోతే తెలంగాణ సాధ్యం అయ్యేది కాదు అని అసెంబ్లీలో అన్నావు.. నీ మాటా మీద నీకే నమ్మకం పోతే ఎలా.. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో రైతుబంధు నవంబర్ 2 వరకు వేయమన్నారు. దాన్ని కూడా వక్రీకరించారు. నీకు భాష మీదా మంచి పట్టు ఉంది కదా దాన్ని కూడా వాడుకున్నావ్. నీకు చిత్తశుద్ధి ఉంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నియమావళికి కట్టుబడి ఖర్చు పెట్టి గెలవండి చూద్దామన్నారు. ప్రతి నియోజకవర్గానికి టన్ను ల్లో డంప్ చేపించావ్. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేక 10 ఏళ్ళు మా దగ్గర ఎక్కడుంది డబ్బు. భట్టి, నేను వస్తాం. మీరు రండి. దేవుడిపై ప్రమాణం చేద్దాం. 40 లక్షల వరకు ఖర్చు మాత్రమే చేస్తానని ప్రమాణం చేద్దామని సవాల్ విసిరారు. మీ పార్టీలోకి నేను వచ్చి పదవులు అనుభవించింది ఏమీ లేదన్నారు. నీ కొడుకు,అల్లుడు, నీ తొత్తులు వందల సార్లు నా దగ్గరకు వస్తే నాతో పాటు నా ఎమ్మెల్యేలను తీసుకొని వచ్చానన్నారు. గత ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామో కూడా విశ్లేషణ చేయలేని పార్టీ నీది. గెలిస్తే నీది, ఓడితే ఆ తప్పు ఇంకొకరిదా ప్రశ్నించారు. నిన్న తుమ్మల పేరు ఎంచుకున్నారు సరిపోయింది, నా పేరు ఎత్తుకుంటే తెలిసేది నా సత్తా ఏంటో.. ఇప్పటికీ చెప్తున్న 10కి 10 కట్టుబడి ఉన్నా. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది చెప్తున్న రాసుకో అన్నారు. ధరణి పోర్టల్, నిన్ను, నీ తొత్తుల్ని తరుముతాం.. ఇంటికే పరిమితం చేస్తామన్నారు. పాలేరులో కందాల ఉపేందర్ రెడ్డి కాదు నువ్వు రా కలిసి పోటీ చేద్దాం. అప్పుడు తెలుస్తుంది ఎవరి దమ్మెంటో తెలుస్తుందన్నారు. ఎవరు ఎన్ని డబ్బు సంచులతో వచ్చి నా, కుతంత్రాలతో వచ్చినా గెలిచేది కాంగ్రెస్ పార్టీనేనన్నారు. రాష్ట్రంలో 80 నుంచి 82 సీట్లు వస్తున్నాయి. ఇంకా పెరగొచ్చని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. వైరాలో కాంగ్రెస్ పార్టీనే పోటీ చేయొచ్చన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మినా రాయణ, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావిద్, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేయను

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీలో చేరలేదని, పార్టీ పెద్దలు ఆహ్వానిస్తేనే బీజేపీలో చేరానని, పార్టీ అభివృద్ధికి గత ఐదేళ్ల కాలంలో ఎంతగానో కృషి చేసానన్నారు. బీజేపీ పార్టీ పక్షాన 14 రాష్ట్రాల్లో ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపుకు కృషి చేశానన్నారు. మీ పార్టీ టిక్కెట్ నా కొద్దని, నేను ఎన్నికలకు, ప్రచారానికి దూరంగా ఉంటానని, ఎవరికైనా ఇచ్చుకొండని చెప్పారు. ఇప్పటికైనా పార్టీ పెద్దలు స్పందించిన విధానాన్ని బట్టి పార్టీలో ఉండాలా? వద్దా అన్న నిర్ణయం ఉంటుందన్నారు. ఆత్మభిమానం చంపుకుని పనిచేయాలా? రాజీనామా కూడా చేయవచ్చునన్నారు. నా కొడుకుకు పార్టీ టిక్కెట్ ఇస్తే సంతోషమేనని, కానీ నేను ప్రచారానికి వెళ్లనని ఆయన తెల్చిచెప్పారు. నాపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తండ్రి, కొడుకుల మధ్య పోటీ ఎంటని ఆయన ప్రశ్నించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశానని, మంచి పేరును తెచ్చుకున్నానని, కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టిన ఒక్కరూపాయి లంచం తీసుకోకుండా నిజాయితీగా ఉన్నానన్నారు. నియోజకవర్గంలో మిషన్ భగీరథ పథకం ప్రారంభంకాకముందే తాను సింగూరు నీటిని తాగుకు అందించానని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తే ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. చెరువుల స్థలాల్లో ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారన్నారు. రాజకీయ నాయకులకు అబద్దాలు చెప్పడం సర్వసాధారణమే కానీ తాను ఏనాడు అబద్దాలు చెప్పి, ఎవ్వరిని మోసం చేయలేదన్నారు. ఇదిలా వుండగా బాబూమోహన్ ప్రెస్ మీట్‌పై అందోలు నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాశంగా మారింది.

### అందోలు ప్రజలు క్షమించండి

అందోలు నియోజకవర్గ ప్రజలతో 25 ఏండ్ల పాటు అనుబంధం ఉందన్నారు. నాకు మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసే అవకాశాన్ని కల్పించారు. రాజకీయాలకు దూరంగా ఉండాలని తీసుకున్న నిర్ణయం కూడా నాకు బాధను కలిగించింది. కొందరు కుట్రలు చేసి నన్ను మనోవేదనకు గురిచేయడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. నా స్థాయికి మించి అభివృద్ధి పనులను చేశానని, నియోజకవర్గ ప్రజలను ఎన్నడూ మరిచిపోనని ఆయన తెలిపారు. అందోలు నియోజకవర్గ ప్రజలు పెద్ద మనస్సుతో నన్ను క్షమించండని కొరుకుంటున్నారు.

## సిగ్గుగా ఉంది

(మొదటిపేజీ తరువాయి)

శనివారం ట్విటర్ ద్వారా ఒక ప్రకటనను పోస్ట్ చేశారు. అహింస, సత్యం అనే సిద్ధాంతాల పునాదుల మీదే మన దేశం ఆవిష్కృతమైంది. ఈ సిద్ధాంతాల కోసమే స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. దేశానికి స్వేచ్ఛని ప్రసాదించారు. మన జాతీయతకు నిదర్శనమైన ఈ సూత్రాలకోసం జీవితమంతా నిలబడిన దేశానికి భిన్నంగా మోదీ సర్కార్ వ్యవహరించిందంటూ ట్వీట్ చేశారు. పాలస్తీనాలో వేలాది మంది పురుషులు మహిళలు, పిల్లలను హత మార్చడాన్ని మౌనంగా చూస్తూ ఉండటం భారత దేశ మూల సూత్రాలకే విరుద్ధమని మండిపడ్డారు. కంటికి కన్ను అనే విధానం మొత్తం ప్రపంచాన్ని అంధత్వంలోని నెట్టేస్తుందన్న గాంధీజీ కోట్ను తన ప్రకటనకు ప్రియాంక జోడించారు. కాగా ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో గాజా స్ట్రిప్‌లో బాధితులకు ఎలాంటి అవరోధం లేకుండా సహాయ కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించిన 'మానవతావాద సంధి' తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై ఆకస్మిక దాడి చేసిన ఉగ్రవాద సంస్థ హమాస్ పేరును ఈ తీర్మానంలో ప్రస్తావించకపోవడమే ఇందుకు కారణమని భారత్ స్పష్టం చేసింది. ఇజ్రాయెల్-హమాస్ నేపథ్యంలో గాజా స్రిప్‌లో ఎలాంటి అవరోధాలు లేకుండా సహాయ కార్యక్రమాలకు అవకాశం ఇవ్వాలని కోరుతూ జోర్డాన్ ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టింది. గాజా స్రిప్‌కు సహాయం అందించాలని, పౌరులకు రక్షణ కల్పించాలని కూడా తీర్మానం డిమాండ్ చేసింది. పౌరుల రక్షణ. చట్టపరమైన, మానవతా బాధ్యతలకు సమర్థన' అనే పేరిట ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి బంగ్లాదేశ్, మాల్దీవులు, పాకిస్థాన్, రష్యా, దక్షిణాఫ్రికాతో సహా 40కిపైగా దేశాలు మద్దతుగా నిలిచాయి. అనుకూలంగా 120 దేశాలు, వ్యతిరేకంగా 14 దేశాలు ఓటువేశాయి. 45 దేశాలు ఓటింగ్లో పాల్గొనలేదు. భారత్‌తోపాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్, ఉక్రెయిన్, యూకేతోపాటు పలు దేశాలు ఓటింగ్కు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే.

## నేడు మెదక్‌కు మల్లికార్జున్ ఖర్గే రాక

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్, మెదక్ కాంగ్రెస్ నేతలు ఏర్పాట్లు చేసుతన్నారు. అదేవిధంగా ఖర్గే పర్యటనను విజయవంతం చేసేందుకు జన సమీకరణపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఖర్గే అంతకుముందు సంగారెడ్డి, నర్సాపూర్‌లలో ప్రచారంలో పాల్గొంటారు.



# తుమ్మలవన్నీ అబద్ధాలు

(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్ భాగస్వామ్యం అని అంటున్నారు. అసలు నీకు ఎడ్యుకేషనల్ సొసైటీ గురించి తెలుసా.. ఖమ్మం కళాశాలను విస్తరించి హైద్రాబాద్‌లో పెట్టిన. దానిలో వాటాలు ఎలా ఉంటాయి..? నువ్వా నిజాయితీ పరుడవు అని చెప్పుకుంటున్నవ్.. నిజంగా నిజాయితీ పరుడివి అయితే ఆ ఫామాయిల్ తోటలు అన్ని ఎక్కడివి..? బిఆర్ఎస్‌లో మంత్రి పదవికి ముందు.. మంత్రి పదవికి తరువాత ఎన్ని వందల ఎకరాలు సంపాదించావు.. మర్చిపోయావా..? నీ రాజకీయ జీవితం గురించి ప్రజలకు బాగా తెలుసు. ఎంత మంది రాజకీయ నాయకులను బొంద పెట్టావో, ఎంత మంది రాజకీయ జీవితం నాశనం చేశావో జిల్లా నాయకులకు తెలుసునన్నారు. నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలు. అడ్డదిడ్డమైన మాటలు నీకే సాధ్యం. నేను ఎప్పుడూ ఎక్కడా భూములు కబ్జా చేయలేదు. ప్రభుత్వం అధికారికంగా ప్రవేశపెట్టిన జిఓ 59 ద్వారా, చట్టం ప్రకారం డబ్బులు కట్టి రోడ్‌ను కొనుక్కున్న. అది కూడా విలాసాలకు కాదు.. హాస్పిటల్‌కు వెళ్లేందుకు దారి మాత్రమే. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనుభవించాల్సిన అనేక పదవులు స్వార్థంతో సొంత పార్టీ ఎమ్మెల్యే లను ఓడగొట్టి నువ్వు ఒక్కడివే అనుభవించావు. మొదట సైకిల్.. తరువాత కారు.. ఇప్పుడు చేతి గుర్తు.. నీ నిబద్ధత ఏమిటో ఇక్కడే అర్థం అవుతుందన్నారు. కేవలం పదవుల కోసమే తప్ప ప్రజలకు మంచి చేయాలని నీకు ఎప్పుడు లేదన్నారు. నిజంగా పదవులు అవసరం లేదు అన్నోడివి మళ్ళీ కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యే పదవి కోసం ఆరాటపడరు. ఖమ్మం జిల్లాలో నువ్వు మంత్రిగా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నా తెచ్చావా. నువు జిల్లాకు చేసింది శూన్యం. ఇప్పటికైనా నీ అహంకారం తగ్గించుకో.. కేసీఆర్ మీద అవాక్కుకు చెవాక్కులు పేలితే ప్రజలే బుద్ధి చెబుతారని, ఈసారి నిన్ను ఇంటికి పంపించడం తథ్యమని హెచ్చరించారు. ఎంపి వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ పొంగులేటి, తుమ్మల ఇద్దరు కూడా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలో చేరి పార్టీని నాశనం చేయాలని చూశారని, కెసిఆర్ ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీకి వెన్ను పోటు పొడిచింది మీరిద్దరేనని అన్నారు. పాలేరు సీట్ కావాలి అని పోరాడి, పోటీ చేస్తా అని చెప్పి దాన్ని వదిలి ఇప్పుడు ఖమ్మంలో పోటీ చేస్తున్నావు. ఇది నీ స్వార్థం కాదా అన్నారు. మీరు సొంతంగా పోటీ చేసి గెలవండి అప్పుడు మీ శక్తి యుక్తులు ప్రజలకు తెలుస్తుందన్నారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేసీఆర్ మాటలు 100 కు 100 శాతం కరెక్ట్ అని అన్నారు. తెలంగాణ బిల్లు పెటినప్పుడు మొదటి ఓటు వేసిన వ్యక్తిని నేను. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, నా నిబద్ధత వల్ల ఎంపీగా అఖండ మెజారిటీ సాధించానని, అధి కూడా నువ్వే గెలిపించావూ అని అంటున్నావు, ఇంత కంటే సిగ్గు చేటు మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. రాజకీయాలకు రాక ముందు కూడా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నానని, అది తెలుసుకుని మాట్లాడాలని తెలిపారు. ఎంఎల్‌సి తాతా మధు మాట్లాడుతూ పాలేరులో మా నాయకుడు కెసిఆర్ చేసిన అన్ని మాటలు అక్షర సత్యమని, ఈ జిల్లాలో పదవులు అనుభవించి వేరే పార్టీలోకి చేరి ఈరోజు దయ్యాలు వేదాలు వల్లించినట్టు వుంది మీ వ్యవహారమని విమరిశంచారు. కెసిఆర్‌కి మంత్రి పదవి ఇప్పించానని సిస్సిగ్గుగా అన్నావు. అసలు కేసీఅర్‌కి నువ్వు మంత్రి పదవి ఇప్పించడం ఎంటి..?తెలుగు దేశం ప్రభుత్వంలో నీకు మంత్రి పదవి ఎలా వచ్చిందో చెప్పమంటావా. పాలేరులో ఆరోజు ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్ళక ముందే నేను పోటీ చేస్తా అని నాకు చెప్పింది నువ్వు కాదా.. గతం మర్చిపోకు. మళ్లీ గతిలేక నన్ను కెసిఆర్ నిలబెట్టాడు అని చెబుతావా.. బిఆర్ఎస్ అభ్యర్థులను దగ్గరుండి ఓడించినది మీరు కాదా..? నిన్ను ఓడించింది పొంగులేటి అని నువ్వే స్వయంగా చెప్పి ఇప్పుడు ఇద్దరూ కలిసి చెట్టపట్టలు వేసుకుని తిరుగుతుంటే జనాలు చూసి నవ్వుకుంటున్నారని దెప్పిపొడిచారు. ప్రజలు చైతన్యవంతులు కెసిఆర్ గారి ద్వారా లబ్ధి పొందిన మీరు, పార్టీని నాశనం చేసింది ముమ్మాటికీ మీరే.త్వరలోనే ప్రజలు మీకు బాగా బుద్ధి చెబుతారని అన్నారు. వైరా మాజీ ఎంఎల్ఏ మధన్ లాల్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో నేను పోటీ చేస్తే పొంగులేటి వేరే వ్యక్తిని నిలిపి నా పరాజయానికి కారకులు అయ్యాడు. తుమ్మలను దగ్గరుండి ఓడగొట్టింది కూడా పొంగులేటినే. ఇవాళ విచిత్రంగా ఇద్దరు కలవడం ఆశ్చర్యంగా ఉంది. కేసీఅర్ అను అనే స్థాయి నేకు లేదు.. నీ లాంటి వాళ్ళను ఉద్యమ సమయంలోనే కోకొల్లలు చూశారు. ,ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి నిన్న ముఖ్యమంత్రి కేసీఅర్ చెప్పిన మాటలు అక్షర సత్యం. జరిగిందే కదా చెప్పింది. మనం ప్రజలకు ఆదర్శంగా వుండాలి. ప్రజలకు అన్ని తెలుసు. నేను 2014 లో ఎమ్మెల్యే అయిన తరువాత ఎదైన కాంట్రాక్ట్ తీసుకున్నట్టు నిరూపిస్తే ఎన్నికల నుండి తప్పుకుంట. అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేయవద్దు. ఇంతే నా మీ రాజకీయ అనుభవం.. మీ రాజకీయ విజ్ఞత ఇంతే అని అర్ధం అవుతుందన్నారు. ఇంకా ఈ సమావేశంలో జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కొండబాల కోటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు ఆర్‌జెసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వి తప్పుడు ప్రచారాలు

- జూటా మాటలు నమ్మవద్దు
- ఓటమి భయంతోనే కొత్త ఆందోళన
- బీజేపితోనే అభివృద్ధి సాధ్యం
- బీజేపి మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివ ప్రసాద్‌గౌడ్



దుబ్బాక, అక్టోబర్ 28, (మనం న్యూస్): ఓడిపోతున్నామనే భయంతోనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని బీజేపి దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్ అన్నారు. శనివారం దుబ్బాకలో వారు మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ఏం అభివృద్ధి చెందిందో ప్రజలకు చెప్పాలన్నారు. నేడు జరగనున్న ఎన్నికల్లో మెదక్ ఎంపి తెరాస పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఓడిపోతున్నాడన్న భయంతో ప్రజలను మభ్యపెట్టేందుకు జూటా మాటలు చెప్పుకొస్తున్నారన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు గెలిచిన రెండున్నర సంవత్సరాల కాలంలోనే దుబ్బాక ఎంతో అభివృద్ధి చేశారని, కానీ నేడు ఏడు సంవత్సరాలు గెలిచిన ఎంపి ప్రభాకర్ రెడ్డి ఏ ఒక్క అభివృద్ధి నియోజకవర్గంలో చేశాడో బహిరంగంగా తెలపాలన్నారు. నేడు బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని గమనించాలన్నారు. దుబ్బాక అభివృద్ధి కావాలంటే ప్రశ్నించే గొంతు కావాలని, అది ప్రజల్లోనే ఉందని గుర్తుపెట్టుకోవాలన్నారు. నేడు దుబ్బాక అభివృద్ధికై ప్రశ్నించే గొంతు కేవలం రఘునందన్‌రావుతోనే సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు.

## రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురికి గాయాలు



కొండపాక, అక్టోబర్ 28, (మనం న్యూస్) : కొండపాక మండలం దుద్దెడ శివారులో కలెక్టర్ కార్యాలయం వద్ద రెండు బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట నుండి మోటార్ సైకిల్‌పై వీరేశలింగం '(45) , నాగమణి (41) అనే దంపతులు కలెక్టర్ కార్యాలయం వెళ్లడానికి రాజీవ్ రహదారిపై యుటర్న్ తీసుకుంటుండగా సిరిసిల్ల నుండి హైదరాబాద్ వెళ్తున్న బైక్ ఢీ కొట్టింది. దీంతో సిరిసిల్ల నుండి హైదరాబాద్ వెళ్తున్న శివ (36)కు, కలెక్టర్ కార్యాలయం వెళ్తున్న వీరేశలింగంలకు తీవ్ర గాయాలు కాగా నాగమణికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది మహేందర్, రమేష్‌లు వారికి ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఘటనలో గాయపడిన శివ కుడిచేయి విరిగిందని, శివ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నట్లు సమాచారం.

## ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో విద్యాబోధన



కొండపాక, అక్టోబర్ 28, (మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యాబోధన సాగుతుందని, అందుకు ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఉండాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కొండపాక మండలంలోని సిరిసినగండ్ల జెడ్పి ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఈఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎంత ఉంటుందో తల్లిదండ్రుల పాత్ర అంతే ఉంటుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికై ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, పాఠ్యపుస్తకాల వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సెల్‌ఫోన్‌లకు, టివిలకు దూరంగా ఉంచాలన్నారు. తల్లిదండ్రుల సమావేశానికి తప్పకుండా హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పెద్ది విఠల్, ఎస్ఎంసి ఛైర్మన్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్



పాపన్నపేట, అక్టోబర్ 28, (మనం న్యూస్): మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలింగ్ విషయమై ఈవియంలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రయోగాత్మకంగా ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్ కార్యక్రమంలో సుమారు వందమంది విద్యార్థులు పాల్గొనగా నలుగురు విద్యార్థి అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరికి ఎన్నికల గుర్తులు సైతం కేటాయించారు. ఈ ఎన్నిక సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు నరేందర్, యశోదల ఆధ్వర్యంలో కొనసాగగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేశ్వర్‌తోపాటు వెంకటేశం, వేణుగోపాల్‌రెడ్డి, శశికుమార్ రెడ్డి, ప్రవీణ్, రాజు, నాగరాజు, జరీనా, సుకన్య, పద్మ తదితరులు ఎన్నికల తీరును పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

## తెలంగాణ కోసం పోరాడిన పొన్నంను గెలిపించాలి

- గడప గడపకు ఆరు గ్యారంటీలు ప్రచారం చేయాలి
- కేసీఆర్ మోసాలను ప్రజలకు వివరించాలి
- ప్రతి బూత్‌లో కమిటీ వేయాలి
- ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్
- పోలీసులతో దాడి చేపించిన ఎమ్మెల్యే మనకొద్దు
- ప్రజల కష్టాలు పోవాలంటే కాంగ్రెస్ గెలవాలి
- అల్గిరెడ్డి భవిష్యత్తు బాధ్యత నాదే
- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి , పొన్నం ప్రభాకర్ గౌడ్





హుస్నాబాద్, అక్టోబర్ 28, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అతడిని హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్ పిలుపునిచ్చారు. మండలంలోని పోతారం(ఎస్ ) గ్రామ శివారులోని శుభం గార్డెన్స్‌లో హుస్నాబాద్ టౌన్, హుస్నాబాద్ రూరల్, అక్కనపేట మండలాల బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్, ఏఐసిసి మెంబర్ గోపినాథ్ పలనీ అప్పన్, కరీంనగర్ మాజీ ఎంపీ, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లు హజరైనారు. ఈ సందర్భంగా క్రిస్టోఫర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఆరు గ్యారంటీలను గడప గడపకు వెళ్లి ప్రచారం చేపట్టాలని ఆయన సూచించారు. ప్రకటించిన ఆరు పథకాలతోనే కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కర్ణాటకలో బీజేపీ పాలించిన సమయంలో రాష్ట్రం ఆర్థిక



సంక్షోభం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను ప్రభుత్వం ఏర్పాటు అయిన మూడు నెలల్లోనే ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేసారు. మనకు మిగిలింది కేవలం ముప్పై రోజులేనని ఆ 30 రోజుల్లో ప్రతి ఇంటిని మూడుసార్లు చుట్టి రావాలన్నారు. కేసీఆర్ మాయమాటలు, మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి గడపకు వెళ్లినపుడు పది నిమిషాలు కేటాయించి ప్రజలకు కేసీఆర్ వైఫల్యాలు తెలపాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను సైతం ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని ఆయన సూచించారు. హుస్నాబాద్‌లో మీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని ఆయన ఉద్యమ నాయకుడు అని అసెంబ్లీకి పంపిస్తే ఆయనకు మంత్రి పదవి కూడా వస్తుందన్నారు. హుస్నాబాద్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తే తెలంగాణలో అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, జిల్లా నాయకుడు బస్వరాజు శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్‌లు వల్లపు రాజు, భూక్య సరోజన, పున్న లావణ్య, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, ఆయా మండలాల నాయకులు ఎం.డీ. హసన్, వెన్న రాజు, పున్న సది, ఆవుల మల్లేశ్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.

**పోలీసులతో దాడి చేపించిన ఎమ్మెల్యే మనకొద్దు**

**హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్**

గౌరవెల్లి భూనిర్వాసితులను పోలీసులతో దాడి చేపించిన ఎమ్మెల్యే మనకు అవసరమా అంటూ హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే గౌరవెల్లి ప్రాజెక్టుకు నాంది పడిందని ఆయన అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న కృషితో వై.యస్.ఆర్.సహాయంతో గౌరవెల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పదేండ్లలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయకుండా గౌరవెల్లిని పూర్తి చేసామంటూ అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ హయంలో వరద కాలువ, సొరంగ మార్గం పూర్తి చేసినమన్నారు. హుస్నాబాద్ సీటు 2018లో మీరు తీసుకున్నారు ఈసారి కాంగ్రెస్‌కి ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. పార్టీ ముందస్తు ఆలోచనతోనే నన్ను హుస్నాబాద్‌కు పంపారని ఆయన పేర్కొన్నారు. 2018 పార్లమెంట్ ఎన్నికల్లో నేను పార్లమెంట్ సభ్యుడిగా నామినేషన్ వేసిన తర్వాత మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పార్టీని వీడి ఇటీవల పార్టీలో చేరిన నేను ఎటువంటి అభ్యంతరం చెప్పలేదన్నారు. పార్టీ టికెట్ రాలేదని తొందరలో ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాంగ్రెస్‌లో ఉంటే తన భవిష్యత్తు బాధ్యత నాదేనంటూ ఆయన హామీ ఇచ్చారు. కష్టకాలంలో ప్రజలను రక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని ఆయన కోరారు. ఏవరి బూత్‌లో వారే హీరో అని ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీకి 50 శాతం కంటే ఎక్కువ ఓట్లు వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరు గ్యారంటీలను ప్రతి గడప గడపకు తెలియపర్చి ఓట్లు అడగాలన్నారు. పొట్లపల్లి రాజన్న, కొత్తకొండ వీరభద్రుడు, హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి ఆలయాలను ఎందుకు అభివృద్ధి చేయలేదని ఆయన ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఇటీవల ప్రారంభించిన పథకం అల్పాహారం చిన్నారులకు పెడుతున్నారా అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఆయన అన్నారు. అందుకే కవితను అరెస్టు చేయలేదని ఆయన ఆరోపించారు. నా ఆస్తులు, కేటీఆర్ ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ ఆయన సవాలు విసిరారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.

## దుబ్బాక కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్

- చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ దక్కడంతో సంబరాలు
- త్రిముఖ పోటీలో చెరుకుదే విజయమంటున్న క్యాడర్
- ప్రజా క్షేత్రంలో ఉండడం వల్లే శ్రీనివాస్‌రెడ్డి వైపు మొగ్గిన అధిష్టానం



దుబ్బాక/తొగుట, అక్టోబర్ 28, (మనం న్యూస్): గత కొన్ని రోజులుగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌పై నెలకొన్న ఉత్కంఠకు శుక్రవారం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రెండో జాబితాతో తెరపడింది. ఇప్పటికే బిఆర్ఎస్, బీజేపి పార్టీ అభ్యర్థులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎం. రఘునందన్‌రావులను ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి ఎవరనేది తేలకపోవడంతో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. దీనంతటికీ కాంగ్రెస్ అధిష్టానం తెరదించుతూ శుక్రవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని ప్రకటించడంతో క్యాడర్‌లో జోష్ పెరిగింది. శ్రీనివాస్‌రెడ్డి పేరు ప్రకటించగానే నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. దుబ్బాక నియోజకవర్గానికి కాబోయే ఎమ్మెల్యే చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అని నినాదాలతో హోరెత్తించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పట్ల స్పందించి అండగా ఉంటామని భరోసా కల్పించడం, కరోనా సమయంలో నియోజకవర్గ ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడం చెరుకు శ్రీనివాస్‌రెడ్డికిఅనుకూలంగామారిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**- పాదయాత్రతతో నియోజకవర్గ పర్యటన**

దుబ్బాక నియోజకవర్గ సమస్యలపై దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర పేరుతో చేపట్టిన పాదయాత్ర గత నాలుగు నెలలుగా నియోజకవర్గంలోని సుమారు 145 గ్రామాల్లో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ప్రజ సమస్యలను వినడంతోపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నియోజకవర్గానికి తాను చేయబోయే అభివృద్ధి పనులపై ప్రజలకు తెలియజేస్తూ తనను ఆదరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ముత్యంరెడ్డి ఆశయాలను సాకారం చేయడానికి దుబ్బాక నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవ నినాదం పేరుతో ప్రజలను ఆలోచింపజేస్తూ మళ్లీ ఆ అభివృద్ధి దుబ్బాకలో చేస్తానన్న నమ్మకం కలిగేలా తన ప్రసంగాల్లో ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ పాటికే దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ఉన్న మెజార్టీ గ్రామాల్లో కమిటీలు వేసి గ్రామ స్థాయిలో క్యాడర్ పెంచుకున్న శ్రీనివాస్‌రెడ్డి పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు.

**- కాంగ్రెస్ పార్టీ హామీలపై ధీమాతో ప్రజల్లోకి**

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలు ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ప్రజలకు తెలియజేయడం వల్ల శ్రీనివాస్‌రెడ్డి గెలుపు సునాయాసం అవుతుందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తుండగా దుబ్బాక బరిలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపి పార్టీలు బలమైన అభ్యర్థులు కాబట్టి త్రిముఖ పోటీ ఉంటుందని ఓటర్లు అంచనా వేస్తున్నా రు. 2 లక్షల రైతుల పంట రుణాలను ఏకకాలంలో రుణమాఫీ, రూ. 4 వేల పింఛన్, గృహలక్ష్మి ద్వారా ఇల్లు కట్టుకునే వారికి రూ. 5 లక్షలు, అర్హులైన మహిళలకు నెలకు రూ. 2, 500 ఆర్థిక సాయం, రైతులకు గిట్టుబాటు ధర పెంచడం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ వంటి హామీలు తన గెలుపుకు అవకాశాలుగా ఉంటాయని శ్రీనివాస్‌రెడ్డి ధీమాగా ఉన్నారు. పాదయాత్రలో సైతం బిఆర్ఎస్, బీజేపి నాయకులు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని, ప్రత్యర్థుల వైఫల్యాలు తనకు అనుకూలంగా ఉండే అవకాశం ఉందని, తన తండ్రి ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేరని, మళ్లీ తనను గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇస్తూ ప్రజలను ఆలోచింపజేస్తున్నారు.

## మహిళ మెడలోంచి పుస్తెల తాడు చోరీ

కొండపాక, అక్టోబర్ 28, (మనం న్యూస్): బైక్‌పై వెళ్తున్న మహిళ మెడ నుంచి మరో బైక్‌పై వెంబడించిన వ్యక్తి పుస్తెలతాడు చోరీ చేసిన సంఘటన కుకునూరుపల్లి మండలం మేధినీపూర్ శివారులో జరిగింది. ఎస్ఐ పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం తపాస్‌పల్లి గ్రామానికి చ ఎందిన ఈల కనకవ్వ తన బంధువులైన ప్రశాంత్, అనూషలతో కలిసి కుకునూరుప్లి సంతకు వచ్చి తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా మార్గమద్యంలో మేధినీపూర్ ఇండియన్ ఆయిల్ బంక్ వద్ద ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వెంబడిస్తూ వెనుక వైపు నుండి కనకవ్వ మెడలోని పుస్తెలను, నల్లపూసలను తెంపుకొని పరారయ్యాడు. చైన్ స్నాచింగ్ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సిసిటివి, ఇతర సాంకేతిక సాయంతో నేరస్తులను త్వరగా పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



నంగునూరు, అక్టోబర్ 28, (మనం న్యూస్) : నంగునూరు ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆదేశానుసారం శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామస్వామి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొనే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైనట్లయితే మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. ఇంటి దగ్గర సెల్‌ఫోన్‌కు, టివికి దూరంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గతంలో నిర్వహించిన పరీక్షల ఫలితాల ప్రగతి పత్రాలను తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందించారు. నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు రామస్వామిని విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ వేముల రాజమౌళి, ఉపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, నాగలక్ష్మి, తిరుపతి, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఏడుపాయల ఆలయం మూసివేత

- నేడు ఉదయం 8 గంటలకు పునర్దర్శనం



పాపన్నపేట, అక్టోబర్ 28, (మనం న్యూస్): తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గామాత దేవస్థానం శనివారం రోజున చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు మూసివేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తిరిగి నేడు (ఆదివార) వేకువ జామునే తెరిచి ఆలయ సంప్రోక్షణ, అమ్మవారి అభిషేకం అనంతరం ఉదయం 8 గంటలకు భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ బాలాగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు భక్తులు సహకరించాలని వారు కోరారు.

## మెదక్‌లో స్పీడు పెంచిన కారు

- హ్యాట్రిక్ కోసం పద్మాదేవేందర్‌రెడ్డి ప్రణాళికలు
- చేరికలపై ప్రధాన దృష్టి
- అదే స్థాయిలో విస్తృత ప్రచారం
- నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన
- అక్కడక్కడ అడ్డగింపులు



మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 28, (మనం న్యూస్): హ్యాట్రిక్ గెలుపే లక్ష్యంగా మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి స్పీడు పెంచారు. నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తూ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను ఇంటింటికి తిరుగుతూ ఓటును అభ్యర్థిస్తున్నారు. మైనంపల్లి హనుమంతరావు సొంత గ్రామం టార్గెట్‌గా గ్రామ ఎంపిటిసి జయమ్మను, అదే గ్రామానికి చెందిన మైనంపల్లి బంధువులను పద్మారెడ్డి టార్గెట్ చేసి పార్టీలో చేర్చుకున్నారు. అంతే స్థాయిలో కౌంటర్‌గా మైనంపల్లి సైతం పద్మారెడ్డి స్వగ్రామం కోనాపూర్‌లో భారీ చేరికలకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే గ్రామానికి చెందిన అనేక మంది కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. దీంతో మెదక్ రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. దీంతో ఎలాగైనా మైనంపల్లిపై పైచేయి సాధించాలని భావిస్తున్న ఎమ్మెల్యే పద్మారెడ్డి చేరికలపై ప్రధానంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అన్ని మండలాల్లో ఆమె కాంగ్రెస్ అసంతృతప్తులకు గాలం వేసి బిఆర్ఎస్‌లోకి చేర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. కొందరికైతే ముందే నామినేటెడ్ పదవులు ఆఫర్ చేస్తూ పార్టీలోకి లాక్కుంటున్నారని ప్రచారం కొనసాగుతుంది. ఒక వైపు చేరికలపై దృష్టి సారిస్తూనే అదే స్థాయిలో నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

**అక్కడక్కడ అడ్డగింపులు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ఓటర్లను తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ గత ఎన్నికల ప్రచారంలో మాదిరిగానే అక్కడక్కడ ఓటర్లు ఆమెను అడ్డుకుంటున్నారు. గెలిచిన రెండు పర్యాయాలు తమకు ఏమీ చేయలేదని ఆమెను నిలదీస్తున్నారు. తాజాగా పాపన్నపేట మండల పరిధిలోని డాక్యా తండా, మెదక్ మండల పరిధిలోని గంగాపూర్ గ్రామాలలో ఆమె ప్రచారాన్ని అడ్డుకున్న ఓటర్లు డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వలేదని నిలదీశారు. దీంతో తాను ప్రచారం మధ్యలోనే వెనుదిరిగారు. ఏదేమైనా ఎన్నికలకు మరో నెల రోజులు ఉండడంతో ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారనేది వేచి చూడాల్సిందే.

# వరంగల్ తూర్పులో బీజేపీకి భారీ షాక్

- బీజేపీ వరంగల్ జిల్లా యువ మోర్చా ఉపకోశాధికారి, వరంగల్ తూర్పు యువ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ బిఆర్ఎస్ లో చేరిక
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని



వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీకి భారీ షాక్ తగిలింది. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షితులై మాజీ కార్పొరేటర్ యెలుగం లిలావతి సత్యనారాయణ, యూత్ నాయకులు బాషకార్ల హరికష్ణ ఆధ్వర్యంలో బీజేపీ వరంగల్ జిల్లా యువ మోర్చా ఉపకోశాధికారి, వరంగల్ తూర్పు యువ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ జమరపు హనుమాన్ శనివారం శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఎమ్మెల్యే నరేందర్ హనుమాన్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన తాను చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు బిఆర్ఎస్ పార్టీలో చేరిన హనుమాన్ కు కతజ్ఞతలు తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ కడుపులో పెట్టుకొని కాపాడుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. బీజేపీ పని అయిపోయిందని బీజేపీ నాయకత్వాన్ని వారి నాయకులే నమ్మే పరిస్థితి లేదని ఆ పార్టీలో ఉంటే ఎదుగుదల ఉండదని అందుకే రోజు రోజుకు మూకుమ్మడిగా బిఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. కేసీఆర్ నాయకత్వాన కేటీఆర్ మార్గనిర్దేశంలో నియోజకవర్గాన్ని అభివద్ధిలో ముందు ఉంచామన్నారు. 24 అంతస్తుల హాస్పిటల్, 7 గురుకులాలు, నూతన బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, కలెక్టరేట్ ఇలా అభివద్ధి చేసుకుంటూ సాగుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. బీజేపీ కాంగ్రెస్ పరిస్థితి ఏంటి అనేది ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసని వారిని తిరస్కరించడానికీ ప్రజలు కంకనబద్ధులై ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. గతపాలకుల హయాంలో అభివద్ధికి నోచుకోని ఓరుగల్లు తాను మేయర్ ఎమ్మెల్యే అయ్యాక 4 వేల కోట్లతో అభివద్ధి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన హనుమాన్ మాట్లాడుతూ బీజేపీ తెలంగాణ పట్ల అవలంభిస్తున్న తీరు వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకత్వం నచ్చక నేడు బిఆర్ఎస్‌లో చేరడం జరిగిందని వరంగల్ తూర్పులో గులాబీ జెండా ఎగరేయ్యడానికి కంకణబద్ధులై పని చేస్తామని రాబోవు ఎన్నికల్లో నరేందర్‌ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల వైఖరి



వర్ధన్నపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద రాజన్న ఆలయంలోకి నిబంధనలు పాటించకుండా గర్భ గుడిలోకి చోచుకెళ్ళిన కాంగ్రెస్ నాయకులు షర్ట్ విప్పకుండానే శివ లింగానికి పూజలు, అభిషేకాలు దేవాలయంలో జై కాంగ్రెస్ నినాదాలు చెసినారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే చల్లా



పరకాల, అక్టోబర్ 28, మనం న్యూస్ : పరకాల మండలం నాగారం గ్రామంలో పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవలే గ్రామంలో వివిధ కారణాలతో మతి చెందిన మాడ సౌమ్యశ్రీ, బండారి రాజమ్మ, కానుగుల సరోజన కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. మతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం విక్రయించాలి

- ఏపిఎం మాదారపు రవి



నర్మెట్ట, అక్టోబర్ 28, మనం న్యూస్: మండలంలోని బొమ్మకూర్, అమ్మాపూర్ గ్రామాలలో జై సంతోషిమాత శ్రీ సంతోషిమాత గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఏపిఎం మాదారపు రవి ప్రారంభించి మాట్లాడారు. ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యమును రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ బత్తిని యాదగిరి, సీసీలు, కవిత కుమార్, వివోఏలు, బాలచందర్, స్వర్ణలత, గ్రామ సంఘాల సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వివేకానంద జ్ఞాపికను విద్యార్థులకు అందజేత

నర్మెట, అక్టోబర్ 28, మనం న్యూస్ : వివేకానంద ఉపాధ్యాయ పొదుపు సంఘం నర్మెటవారి ఆధ్వర్యంలో గత సంవత్సరం మండలంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహంగా 1,116 తో పాటు వివేకానంద జ్ఞాపకం విద్యార్థులకు శనివారం స్థానిక జెడ్పీసర్ పాఠశాల విద్యార్థులకు సంఘం అధ్యక్షులు బత్తుల నరేందర్ కార్యదర్శి షాడ రవి అందజేశారు. ప్రతి సంవత్సరం వివేకానంద ఉపాధ్యాయ పొదుపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలను అందజేయడం జరుగుతుంది వివేకానంద బోధనలను విద్యార్థులకు తెలియజేసి వారి ప్రతిభను ప్రోత్సహించుటకు వారికి ప్రేరణ కలిగించుటకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అంకం రాజు, కిరణ్, భానోత్ హరిలాల్, పెద్దన్న మంజుల, ఉపాధ్యాయ బందం జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు కాసర్ల వరుణ్, చరణ్, అఖిల, పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నియమావళి మీడియా పాటించాలి

- మీడియా ప్రతినిధులకు శిక్షణ శిబిరం






వరంగల్, అక్టోబర్ 27, మనం న్యూస్ : 2023 జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య ఆదేశాల మేరకు శుక్రవారండిఆర్‌డిఓ సమావేశం హాలులో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం నియామావళికి లోబడి ఎంపీసీ, ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ), సోషల్ మీడియా తదితర అంశాలపై శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సు లో అసంబ్లీ ఎన్నికలలో ఎంపీసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా అంశాలపై మాస్టర్ ట్రైనర్ కష్ణ రెడ్డి, కే శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్ గా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎమ్‌సిఎమ్‌సి కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు ప్రి సర్టిఫికేషన్ అయిన తదుపరి మాత్రమే ప్రచురణ, పోస్ట్, ప్రసారం చేయాలని, కేబుల్ చానెళ్ళలో, సోషల్ మీడియాలో ప్రసారమయ్యే, పోస్టు చేయబడే అన్ని వార్తలు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో 247 ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుంది. సోషల్ మీడియాగా పిలువబడే ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, యుట్యూబ్‌ల ద్వారా ప్రచారమయ్యే వార్తలను సోషల్ మీడియా పర్యవేక్షణ బందం నిత్యం పరిశీలిస్తూ ఎంసిసి నిబంధనలు అతిక్రమించినచో సంబంధిత వ్యక్తులు, మీడియాపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలింగ్ కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజు ఏదేని అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వాల్సి ఉంటే ఖచ్చితంగా మీడియా సర్టిఫికేషన్ పొందిన తదుపరి ప్రచురించాలి. అనంతరం ఎంసీఎంసి, సోషల్ మీడియాపై మీడియా ప్రతినిధుల సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివత్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మీడియా నోడల్ అధికారి ఆయుబ్ అలీ, జిల్లా యంసిసి నోడల్ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి సంజీవరావు, ఎంసీఎంసీ నోడల్ అధికారి, జిడబ్ల్యూఎంసీ ఉప కమిషనర్ కష్ణారెడ్డి, ఎంసీఎంసి సభ్యులు మెండు రవీందర్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడుదాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ : రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ప్రారంభించారు. ఆర్మ్డ్ రిజర్వ్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ఎంజిఎం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న ఆపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, అదనపు డిసిపి లు సంజీవ్, సురేష్ కుమార్, రాగ్యానాయక్, ఎఓ రామకష్ణ స్వామి, ఏసిపి లు నాగయ్య, అనంతయ్య, సురేందర్, జితేందర్ రెడ్డి, భోజరాజు, కష్ణ, విజయ్ కుమార్, ఆర్ఐలు శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్, పర్షున్ రాజు, ఇన్స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, వెంకన్న, శ్రీలక్ష్మీనారయణతో పాటు పోలీస్ అధికారుల సంఘం అధ్య క్షుడు శోభన్, ఎంజిఎం రక్తనిధి డాక్టర్ ఆశ, మోటివేటర్ కళ్యాణీతో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్, పరిపాలన, ఎంజిఎం సిబ్బంది పాల్గొన్నారు.

# కడియంను తరిమికొట్టే రోజులు వచ్చాయి

- డబ్బులు, మద్యం కు అమ్ముడు పోవద్దు
- మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలి, అప్పుడే అభివద్ధి
- స్టేషన్ ఘణపూర్ కాంగ్రేస్ అభ్యర్థి ఇందిర

లింగాల ఘనపురం, అక్టోబర్ 28, మనం న్యూస్ : ముప్పై సంవత్సరాలు రాజకీయం చేసిన కడియం శ్రీహరి కేవలం అతని స్వార్ధ రాజకీయం కోసమే అధికారం కావాలె తప్ప, ప్రజాసమస్యలు పరిష్కారం చేయటానికి కాదని, అలాంటి నాయకున్ని ప్రజలు తరిమికొట్టే రోజులు వస్తున్నాయని కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని క్రిష్టగూడెం, నాగారం గ్రామాలలో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఇందిర మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, రాష్ట్రం అవతరణ తరువాత ఏమి మారలేదని ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. లిక్కర్ స్కైమ్ తో కవిత కోట్లు కూడబెట్టుకుందని, కవితతోనే బతుకమ్మ పండుగ వచ్చిందా, తెలంగాణా ఆడపడుచులు అంతకు ముందు పండుగ జరుపుకోలేదా అని ఆమె విమర్శించారు, ఇందిరమ్మ రాజ్యం లోనే గ్రామాలు, అన్ని విధాలుగా అభివద్ధికి అయ్యాయని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అధికారం లోనికి రాగానే అమలు పరుస్తామని తెలిపారు. మళ్ళీ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాటలు నమ్మి ఓటు వేసి మోసపోవద్దు అని ప్రజలను కోరారు. మహిళా అభ్యర్థి గా వచ్చాను ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివద్ధి చేసి చూపిస్తా అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రేస్ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ (నర్సింహులు), రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కిసరా దిలీప్



రెడ్డి, జిల్లా కాంగ్రేస్ నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి, స్టేషన్ ఘనపూర్ యూత్ అధ్యక్షులు బస్వాగాని అనిల్ కుమార్, మండల కోఆర్డినేటర్ సదానందం, మహిళ మండల అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, సర్పంచ్‌లు విజయమనోహర్, బోట్ల భాస్కర్, ఎంపిటిసి బిక్షపతి, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ నీలం మోహన్, యూత్ మండల అధ్యక్షులు సంపత్, నాయకులు కొడే ఆంజనేయులు, మల్లయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు.

### ఇందిర తో వద్ధురాలి ఆవేదన

మండలంలోని నాగారం గ్రామంలో ప్రజాసమస్యలు తెలుసుకునేదుకు కాంగ్రేస్ అభ్యర్థి ఇందిర సమావేశం నిర్వహించగా, ఆ క్రమంలో గ్రామానికి చేందిన మేకల లచ్చమ్మ అనే మహిళ వద్ధురాలు మాట్లాడుతూ నా భర్త చనిపోయి ఐదు సంవత్సరాలు అవుతుందని అప్పటినుండి నాకు బిఆర్ఎస్ ప్రభుత్వం పింఛన్ కూడా మంజూరు చేయలేదని, ఎన్ని దరఖాస్తులు చేసిన ఏమి లాభం లేదని వాపోయారు. అదేవిధంగా మా గ్రామంలో ఇందిరమ్మ పథకంలో వచ్చిన ఇల్లులు తప్ప, కేసీఆర్ ప్రభుత్వం లో ఏ డబుల్ బెడ్ రూమ్ లు రాలేదని వాపోయారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి చేందిన కార్యకర్తలు కాంగ్రేస్ పార్టీలో చేరారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 256వ రోజు అన్నదానం



వరంగల్ టౌన్, అక్టోబర్ 28, మనం న్యూస్ : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన కల్లూరి వెంకట రామ కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా వారి భార్య కల్లూరి శశాంక తల్లిదండ్రులు కల్లూరి సత్యకుమారి వెంకట సత్యనారాయణ (ప్రభుత్వ ఉపాధ్యాయులు) సహకారంతో హనుమకొండ, ములుగు రోడ్‌లో గల స్వయంకషి వద్ధాశ్రమంలో ఉన్న వద్ధులకు 256 వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్త కొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్వీమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, కల్లూరి వెంకటరామ కార్తీక్, కల్లూరి శశాంక, కల్లూరి సత్యకుమారి, కల్లూరి వెంకట సత్యనారాయణ, అలువల పథ్వి, ఉప్పరపల్లి రాజ్‌కుమార్, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన, సజన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), ఊరటి రవి కుమార్, యాద రవికుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

## మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఆక రాధాకృష్ణ



ములుగు, అక్టోబర్ 28, మనం న్యూస్ : మంగపేట మండల చెరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మంగపేట మాజీ జడ్పీటిసి ఆక రాధాకష్ణ నిమంగపేట మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ శనివారం నియమించారు.

## బోయ వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి



వరంగల్ టౌన్, అక్టోబర్ 28, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 64 వ డివిజన్ పరిధిలోని మడికొండలో బోయ కులస్థుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోయ వాల్మీకి జయంతి వేడుకల్లో బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు




రఘునాథపల్లి, అక్టోబర్ 28, మనం న్యూస్: స్టేషన్ఘన్పూర్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమానికి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు, ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హరీష్ రావు వస్తున్నాఅనడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని స్థానిక జెడ్పిటిసి కార్యాలయం, బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసి భారీ వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రైతు బంధు సమితి జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్‌లు మాట్లాడుతూ మండలం నుండి సుమారు రెండు వేల మంది బిఆర్ఎస్ కార్యకర్తలను సమావేశానికి తరలించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి బాష్మియా, మల్కాపురం లక్ష్మయ్య, చెంచు రమేష్, మాల్యానాయక్, లోనే శ్రవణ్, దుబ్బాక హరీష్ గౌడ్, మర్కాల మహేందర్ రెడ్డి, మల్కాపురం అన్వేష్ గౌడ్, శతరాశి నరేష్, లెనిన్, బళ్లాకారి ప్రశాంత్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో జరిగే ప్రజా అశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి



తిరుమలగిరి, అక్టోబర్ 28, (మనం న్యూస్): తిరుమలగిరిలో ఆదివారం జరగబోయే ప్రజా అశీర్వాద సమర శంఖారావ సభకు విచ్చేయుచున్న కేసీఆర్ తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ పిలుపు మేరకు తుంగతుర్తి మండలం వివిధ గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ సమర శంఖారావ సభను విజయంతం చేయాలని కోరుతూ ఇటీవల కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గానుగుబండ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, ఎంపీపీ గుండగాని కవితరాములు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలెపాక పరమేష్, బీఆర్ఎస్ నాయకులు ఉండగానే శ్రీనురెడ్డి, శ్రీహరి వీరన్న, సూర్యప్రకాష్, వెంకన్న, ఆశలు చంద్రయ్య, సోమయ్య, ప్రవీణ్, యాదయ్య పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి




నడిగూడెం, అక్టోబర్ 28, (మనం న్యూస్): ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం నడిగూడెం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాల్లో ఎన్నికలను సజావుగా నిర్వహించుకోవాలని సమస్యాత్మకమైన గ్రామాలపైన ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి గొడవలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామన్నారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు పోలీస్ సిబ్బంది చేత గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీఎస్పీ బి. ప్రకాష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పీవీ రాఘవులు, ఎస్ఐఎం ఏడుకొండలు, యేసే జగన్నాథం, రైటర్ ప్రసాద్, సిబ్బంది బాస్కర్ సక్రు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి వీరాభిమాని సతీష్ జన్మదిన వేడుకలు



నాగారం, అక్టోబర్ 28, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసీసీ అనుముల రేవంత్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి వీరాభిమాని నాగారం మండలం వర్ధమానుకోట వీరారెడ్డి ఆటో యూనియన్ ఆద్వర్యంలో నాగారం ఎక్స్‌రోడ్డులో శనివారం పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో యలమకంటి సోమయ్యగౌడ్, సుభాష్, పరుశరాములు, నరేష్, అనిల్, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై ఎన్నికల సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలి



తుంగతుర్తి, అక్టోబర్ 28, (మనం న్యూస్) : ఈవీఎం యంత్రాల పనితీరుపై పిఓలు మరియు ఏపీవోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ తుంగతుర్తి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర గురుకుల పాఠశాలలో 500మంది ప్రొసిడింగ్ ఆఫీసర్లకు అసిస్టెంట్ ఆఫీసర్లకు ఈవీఎంల పనితీరుపై నిర్వహించి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉద్యోగులు ఎన్నికలలో అప్రమత్తంగా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై ప్రొసిడింగ్ ఆఫీసర్లు పూర్తి అవగాహన కలిగి ఉండటంతో పాటు పోలింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముందస్తుగా ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని ఆదేశించారు. మాక్ పోలింగ్ నిర్వహణ ఈవీఎం యంత్రాలు బ్యాలెట్ కంట్రోల్ రూమ్ వివి ప్యాట్ల కనెక్షన్లు వాటి మరమ్మతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరెడ్డితో పాటు డిటి హరిచంద్రప్రసాద్ మరియు వివిధ మండలాల తహసిల్దార్లు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





ములుగు, అక్టోబర్ 28, (మనం న్యూస్) : జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్లు డి వేణుగోపాల్, డిఎస్ వెంకన్న లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడు



తూ, పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వివి ప్యాట్లు ప్రజలకు మరింత భరోసా కలిగించేందుకు భారత ఎన్నికల కమిషన్ 2017 నుంచి వాడకలోకి తీసుకుని వచ్చిందని, ఈవిఎం యంత్రాలకు వివి ప్యాట్ల కనెక్షన్ పకడ్బందీగా చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎంత్రాలను పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబం. దనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే నమ్మకంతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు. మొదటి రోజు 450 మంది హాజరు కావాల్సి ఉండగా, 426 మంది హాజరు అయ్యారని మొదటి రోజు హాజరు కానీ 24 మంది రెండో రోజు సోమవారం శిక్షణా కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలని లేనియెడల చర్యలు తీసుకోబడునని కలెక్టర్ సూచించారు. రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ అంకిత్ మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధంగా ఎన్నికలు నిర్వహించుట కోసం ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించుకొని వాటికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో వంద మీటర్ల పరిధిలో రెండు రోజుల వరకు ప్రిసైడింగ్ అధికారికి జ్యుడీషియల్ హక్కులు ఉంటాయని, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, వాటిపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు విజయ భాస్కర్, సలీం, రవీందర్, రమాదేవి, జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# అలా వెళ్లారు... ఇలా వచ్చేసారు...!!

- కాంగ్రెస్‌లో చేరారు.. మళ్లీ టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు...!!
- ఖంగుతిన్న బాలసాని వర్గం నాయకులు
- రెండు రోజుల్లోనే తిరిగి సొంత గూటికి టిఆర్ఎస్ నాయకులు




వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 28, (మనం న్యూస్: మండలంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారిపోతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కప్ప దాటు రాజకీయాలు ఊపందుకున్నాయి. వెంకటాపురం మండలంలో ప్రధానంగా అధికార టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పార్టీ చేరికల వ్యవహారం నవ్వు పుట్టిస్తుంది. వెంకటాపురం ప్రాంతానికి చెందిన ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఇటీవల టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన ప్రధానంగా ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాల్లో తన ప్రభావాన్ని కలిగి ఉండేవారు. వెంకటాపురం ప్రాంతం ఆయనకు సొంత ఊరు కావడంతో ఆయన ప్రభావం ఈ ప్రాంతంలోనూ కొంత ఉంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మూడు రోజుల క్రితం మొట్టమొదటిసారిగా వెంకటాపురం వచ్చిన బాలసాని లక్ష్మీనారాయణ తన అనుచర వర్గం నాయకులు కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ఆరు పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు, ఒక ఎంపీటీసీ, ఒక సొసైటీ సభ్యుడు, మరి కొందరు కార్యకర్తలు బాలసాని సమక్షంలోనే టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆయనే స్వయంగా ఆహ్వానించారు. ఇది జరిగిన రెండు రోజుల వ్యవధిలోనే కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు సర్పంచుల్లో ముగ్గురు సర్పంచులు తిరిగి శనివారం టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వెంకటాపురం ప్రాంతానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, గంప రాంబాబు, డర్రా దామోదర్ రావుల నేతత్వంలో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్ల వెంకటరావు సమక్షంలో తిరిగి టిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. మండలంలోని మర్రవానిగూడెం సర్పంచ్ మడకం సారయ్య, బెస్త గూడెం సర్పంచ్ చిడెం లాలి బాబు, రాసపల్లి సర్పంచ్ స్వర్ణం సమ్మయ్యలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు టిఆర్ఎస్‌లో చేరారు.

### భద్రాద్రిని అభివద్ధి చేసుకుందాం...

రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించుకోవడం ద్వారా భద్రాద్రిని మరింత అభివృద్ధి చేసుకుందామని భద్రాచలం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్ల వెంకటరావు పిలుపునిచ్చారు. పార్టీలో చేరకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని వీడి తిరిగి సొంత పార్టీలో చేరిన సర్పంచులు, నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి టిఆర్ఎస్ విజయానికి కషి చేయాలి అన్నారు. ఏం కేసిఆర్ నాయకత్వంలో రాష్టంతో పాటు భద్రాచలాన్ని అభివృద్ధి పరచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వెంకటరావు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకష్ణ, గూడపాటి శ్రీనివాసరావు, గంప రాంబాబు, డర్ర దామోదర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



చెన్నారావుపేట, అక్టోబర్ 28, (మనం న్యూస్) : చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామానికి చెందిన 11 కుటుంబాలు బిఆర్ఎస్, బిజెపి పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి సమక్షంలో గ్రామ కాంగ్రెస్, మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా వారికి దొంతి మాధవ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బొంత కుమారస్వామి, సూర కుమారస్వామి, తిరుపతి, బొంత అనిల్, బొంత రాజు, పాపారావు, జిడ్డి రమేష్ ప్రశాంత్, చింతల సతీష్, బన్ను శ్రీకాంత్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు, క్లస్టర్ బాద్యులు, మండల నాయకులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 28, (మనం న్యూస్) : తిరుమలగిరిలో ఆదివారం జరిగే కేసీరా ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌ను మూడోవ సారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆనంతరం వివిధ పార్టీలకు చెందిన సూరారపు గోపాల్, బౌరోజు సతీష్, సురారపు మహేష్, గాడిపల్లి వెంకటయ్య, సురారపు వీరస్వామిలు పార్టీలో చేరారు. ఈసందర్బంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాదరి వెంకటమ్మ, ఎంపీటీసీ బిక్కు నాయక్, ఉపసర్పంచ్ కుంట్ల రేణుకగోవర్ధన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కడపు సైదులు, యూత్ మండల అధ్యక్షుడు కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ ఇంటింటా ప్రచారం



మంచిర్యాల, అక్టోబర్ 28, (మనం న్యూస్): చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ శనివారం చెన్నూరు పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శ్రీ అంబ అగస్త్యేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటపల్లి బస్టాండ్ ఏరియా, గాంధీ చౌక్, పాత బస్టాండ్ ఏరియా, కొత్త బస్టాండ్ ప్రాంతం, పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం సాగించారు. దీంతో పాటు వర్తక, వాణిజ్య సముదాయాల్లో కలియ తిరుగుతూ బిఆర్ఎస్ మెనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్‌లోనూ కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలతో పాటు సొంతంగా సేవలు అందిస్తా

- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా మధు



కాటారం, అక్టోబర్ 28, (మనం న్యూస్) : కాటారం మండల బీఆర్ఎస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా జెడ్పీ ఛైర్మెన్, బిఆర్ఎస్ మంథిని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టమధు మాట్లాడుతూ 60 ఏండ్ల ఎన్నికలు వస్తున్నాయని కాంగ్రెస్ కండువాలు కప్పుకునేటోళ్లను, ఇప్పటికే ఏండ్లకు ఏండ్లు కాంగ్రెస్ జెండా మోస్తూ ఊర్లలో కాంగ్రెస్ కోసం పనిచేసే నాయకులు కార్యకర్తలను చూస్తుంటే ఇంత అమాయకులు ఇంకా దేశంలో ఉంటరా అనిపిస్తుందని ఆయన అన్నారు. ఆనాడు 2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అమాయకంగా ఉంటూ ప్రజలను నమ్మించి మోసం చేసి మనల్ని దొంగదెబ్బ తీసిన విషయాన్ని మర్చిపోవద్దని, కాంగ్రెస్ అభ్యర్థి ఏ విధంగా మోసం చేస్తాడో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత అనేక సేవలు చేస్తే ఆ సేవలను కన్పించకుండా చేసి తాను కోట్లు కూడబెట్టాననే అబద్దాన్ని ప్రజలు నమ్మే విధంగా చేశాడని ఆయన గుర్తు చేశారు. అబద్ధాలను నమ్మిన ప్రజలు తనను దూరం చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఏం చేయలేదని, ఐదేండ్లు మా ప్రభుత్వం లేదంటూ దాటవేశాడే తప్ప అభివద్ధి పనులు కానీ పైసా సాయం కానీ చేశాడా అని ఆయన ప్రశ్నించాడు. ఐదేండ్లు ఏ పని చేయకుండా మా ప్రభుత్వం లేదని చెప్పి మళ్లీ ఓట్ల కోసం ఊర్లకు వస్తున్నాడని అన్నాడు. ఏ పని చేయకుండా ఐదేండ్లు వధా చేసిన ఎమ్మెల్యేకు మద్దతుగా తిరిగే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బారత రాజ్యాంగాన్ని రచించి రిజర్వేషన్‌లు అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను బీసీలకు దూరంచేసిన ఘనత కాంగ్రెస్‌దేనని, ఆనాడు పేద వర్గాలకు ఓటు హక్కు అవసరం లేదని బ్రాహ్మణీయ కాంగ్రెస్ పాలకులు అంటే వాళ్లను ఎదిరించి మనకు ఓటు హక్కు కల్పించారని ఆయన వివరించారు. ఇంత పెద్ద సమాజం, ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మనం కేవలం మూడు ఓట్లు ఉన్న ఆ కుటుంబానికే అధికారం అప్పగించడాన్ని ఏమనుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికలు వస్తున్నాయని ప్రజలను మరోసారి మభ్యపెట్టాలని అన్నాదమ్ముళ్లు ఊర్లలో తిరుగుతున్నారని, కోట్లు పెట్టి లీడర్లను కొనుగోలు చేస్తూ నిక్కాస్సైన నాయకులపై అబండాలు వేస్తూ అమ్ముడు పోతున్నారని అవమానపరుస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇక్కడి ప్రజలకు ఏం చేసిండ్లో మళ్లీ ఏం చేస్తరో చెప్తలేరని, కేవలం గ్యారెంటీ వారెంటీ పథకాలతో మాత్రమే ముందుకు వస్తున్నారని అన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇప్పటికే అనేక పథకాలు అమలు చేశామని, మరిన్ని గొప్ప పథకాలకు రూపకల్పన చేసినట్లు ఆయన వివరించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో బారి చేరికలు జరిగాయి.

# సింగపూర్ ఇందిరను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- కోళ్ల రవి గౌడ్

రఘునాథపలి, అక్టోబర్ 28, (మనం న్యూస్) : ఈరోజు కంచనపల్లి, రామన్నగూడెం, గ్రామాల్లో ముఖ్య నాయకులతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ మాట్లాడుతూ నవంబర్ 30 న జరిగే ఎలక్షన్లలో స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి సింగపూర్ ఇందిర చేతి గుర్తుకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను మండలంలోని ప్రతి గడప గడపకు తెలియజేస్తూ ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తకు ఉంటుందని తెలియజేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఉచిత విద్యుత్తు, రైతుల రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రిమైండ్ మెంట్, పేదలకు అందరికీ ఆరోగ్యశ్రీ, పలు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అలాగే రాబోయే ప్రభుత్వములో మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 రూపాయలు చొప్పున, గహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, రైతు భరోసా పేరుతో రైతులకు 15000 రూపాయలు, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు, విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఐదు లక్షల రూపాయలు, చేయూత పథకం ద్వారా ఇంట్లో ఉన్న భార్యా భర్తలకు 5000 రూపాయలు ఇచ్చుటగాను, ఒక్కరు ఉన్నట్టయితే 4000 రూపాయలు ఇచ్చుటగాను, కాంగ్రెస్



పార్టీ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, లింగాల జోగారెడ్డి, గూడెల్లి సురేష్, మండల యువజన అధ్యక్షుడు గొల్లూరి పథ్వీరాజ్ లోనే రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమాజి, పురుషోత్తం, బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, యాకూబ్, కొడగాని మహేష్, వంగ సంపత్ గౌడ్, కడుదుల రాజు, కొనకటి హరీష్, పరుష సిద్దేష్, వంగ రవి, సురావ్ సారంగి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శ్రీధర్‌బాబు



మంథని, అక్టోబర్ 28, మనం న్యూస్ : మంథని మండలంలోని గోపాల్‌పూర్, లక్కేపూర్, మంథని మున్సిపల్, పోమ్మువాడ, గ్రామాలలోని 200 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక



మంథని,అక్టోబర్ 28, మనం న్యూస్ : మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. పాలకుర్తి మండలం కన్నాల గ్రామపంచాయతీ బోడగుట్టపల్లి బిజెపి నాయకుడు,వార్డ్ మెంబర్,గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర సది గౌడ్‌లతో పాటు 20 మంది ఇతర పార్టీల నాయకులు శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా సెగ్గెం రాజేష్



మంథని, అక్టోబర్ 28, మనం న్యూస్: మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా సెగ్గెం రాజేష్‌ను నియమిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ శనివారం ఉత్తర్వులు జారీ చేసి సెగ్గెం రాజేష్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గమనించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జయశంకర్, భూపలపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## ఎలిగేడు మండల కేంద్రంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు




ఎలిగేడు, అక్టోబర్ 28, మనం న్యూస్ : ఎలిగేడు మండల కేంద్రంలోని వాల్మీకి బోయ కమ్యూనిటీ హాల్లో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పూలు, పండ్లు, టెంకాయలుతో పూజించి స్వీట్లు పంపిణీ చేశారు. పెద్దపల్లి జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు గుడుగుల మహేందర్ మాటాడుతూ వాల్మీకి జయంతి ఉత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు గ్రామకమిటీని ధన్యవాదాలు తెలియజేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయ వంశానికి చెందిన మాకు అన్యాయాలు చేస్తున్నాయి. ఈ దేశంలో కులవృత్తి లేని కులం అంటూ మా వాల్మీకి కులమే ఒకే రాష్ట్రంలో ఒక కులానికి రిజర్వేషన్ ఉంటుంది కానీ మా కులానికి రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఎస్టీలుగా కొన్ని జిల్లాల బీసీలుగా విభజించి తీవ్ర నష్టాన్ని కలిగించారు. కొన్ని రాజకీయ పార్టీలు వారి స్వార్ధ రాజకీయాలకు మమ్ములను బలి పశువులు చేశారు. రాముని యొక్క ఆవశ్యకతను ఈ ప్రపంచానికి తెలియజేసిన శ్రీ వాల్మీకి మహర్షి రామాయణం ద్వారా తెలియజేశారు. అయినా శ్రీ వాల్మీకి మహర్షి భక్త కన్నప్ప భక్త శబరి వంశానికి చెందిన మాకు ఎలాంటి గుర్తింపు లేదు రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్తామని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఎలిగేడు వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు ముతికెలా మల్లేశం,ఉపాధ్యక్షులు బలంతుల ఎల్లయ్య, భోగి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి భోగి సతీష్,కుడుదల తిరుపతి, కోశాధికారి సప్పుల సురేష్,వాల్మీకి బోయ సంఘం నాయకులు గుజ్జుల కనకయ్య, కింగర్ల లంజయ్య,ముత్కిల లచ్చయ్య, బలంతుల చిన్న భూమయ్య,గుజ్జుల నంబయ్యా,భుకాల శ్రీకాంత్,బలంతుల రాజ్ కుమార్, బలంతుల కొండయ్య, తింగర్ల శంకర్,మునజ మల్లయ్య, బలంతుల రాజేశం,భోగి సదయ్య,భోగి రాజేష్,బలంతుల నరసయ్య, కుదుదుల గౌతం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ఆకర్ష్..!

- ఉదయం ఒక పార్టీ సాయంత్రమైతే మరొక పార్టీలో చేరికలు
- పై చేయి సాధించడం కోసం ప్రధాన పార్టీల తహతహ..!
- బుసలు కొడుతున్న అసంతృప్త నేతలు..!
- ఎవరు ఏ పార్టీలోకి వెళ్తారో తెలియని గందరగోళం..!
- జంపింగ్‌లతో కుదేలవుతున్న ఆయా పార్టీలు..!
- జంపు జలానీలతో అయోమయమవుతున్న ఓటర్లు..!
- పెద్దపల్లి నియోజకవర్గంలో ఇంకా వికసించని కమలం..!



పెద్దపల్లి(సుల్తానాబాద్), అక్టోబర్ 28, మనం న్యూస్ : పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీలనేతల జంపింగ్ లను చూస్తూ కప్పలే అసూయ చెందుతున్నట్లు కనిపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల కోలాహలం నెలకొన్న వేల ఒక పార్టీ నుంచి మరో పార్టీ తమ సత్తా చాటుకునేందుకు ఆపరేషన్ ఆకర్ష చెపడుతున్నాయి. ఇందులో భాగంగా ఒకరిపై చేయి సాధించడం కోసం పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్,తో పాటు బిఎస్పి పార్టీలు కూడా పోటీ పడుతున్నాయి. ముఖ్యంగా సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గల సుల్తానాబాద్, ఎలిగేడు, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాల ఉదయం ఒక పార్టీలో సాయంత్రమైతే మరో పార్టీలో నాయకులు దర్శనమిస్తున్నారు. బట్టలు మార్చినంత సులభవుగా పార్టీలు మారుస్తూ ఓటర్లను అయోమయం చేస్తున్నారు. బలమైన కీలకమైన నేతలను తమ పార్టీలోకి లాక్కోవడం ద్వారా ఎదుటి పార్టీని దెబ్బతీయాలని లక్ష్యంతో అన్ని పార్టీలు ముందుకు సాగుతున్నాయి. ఇక అన్ని పార్టీల్లో అసంతృప్తి నేతలు బుస కొడుతున్నారు,అలాంటి వారికి మా పార్టీలోకి వస్తే మంచి ప్యాకేజీలు అంటూ ఏదో ఒక ఆశచూపి పార్టీలు తమ బుట్టలో వేసుకుంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో రాజకీయ పార్టీలలో కీలక పరిమాణాలు చోటు చేసుకుంటున్నాయి. అసంతృప్తితో ఉన్న నాయకులు టికెట్ ఆశించి భయపడిన నాయకులంతా పార్టీలు మారుతున్నారు. నాయకులు ఏ క్షణాన ఏ పార్టీలో చేరుతారో తెలియని గంధర గోల పరిస్థితి ఏర్పడింది. ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా అటు నుంచి ఇటు..ఇటు నుంచి అటు జంపింగ్‌లు కొనసాగుతున్నాయి. ఒక రోజు కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి, మరుసటి రోజు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్,బిఎస్పిలోకి,సాయంత్రం బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్,అలాగే బీఎస్పీ లోకి వెళ్తున్నారు. కాంగ్రెస్,బిజెపి నేతలను లాక్కోవాలని బిఆర్ఎస్ చూస్తుంటే,ఇంకోవైపు అధికార బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలని ఆ పార్టీ అసంతృప్తులను లాక్కోవాలని ఇటు కాంగ్రెస్ వల విసురుతున్నాయి. బిజెపి,బిఎస్పి సైతం కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తుంది. ఇలా అన్ని పార్టీలు ప్రత్యర్థి పార్టీలను బలహీనపరిచేలా చర్యలకు పూనుకుంటున్నాయి. ఇక పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా చిన్నా చితకా నేతలు కూడా పెద్ద ఎత్తున పార్టీలు మారడం చర్చనీయాంశంగా మారుతుంది. మొత్తానికి ఈ మధ్యకాలంలో పెద్దపల్లి జిల్లాలో వలసలు చేరికలు జోరు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తుంది.

## డివిజన్ అసెంబ్లీ ఎన్నికల మీడియా కన్వీనర్‌గా సతీష్

- నియామకం ఉత్తర్వులు అందజేస్తున్నా శ్రీధర్‌బాబు



మంథని, అక్టోబర్ 28, మనం న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల మీడియా మంథని డివిజన్ కన్వీనర్‌గా ఇనుముల సతీష్‌ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం మంథనిలో ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నియామకం ఉత్తర్వులు అందించారు. మంథని డివిజన్‌లోని మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్ మండలాల్లో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన మీడియా సహకారాన్ని తీసుకొని కృషి చేయాలని కోరారు. తన నియామకానికి కృషి చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా అధ్యక్షులు, యువ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, మీడియా సోదరులకు, మంథని డివిజన్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఇనుముల సతీష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల కన్వీనర్‌గా నియమితులయిన ఇనుముల సతీష్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ప్రచార కమిటీ కన్వీనర్ ఓ.శ్రీనివాస్, సీనియర్ నాయకులు నూకల బానయ్య, గోటికార్ కిషన్,కుడుదుల వెంకన్న, అయిలి శ్రీనివాస్, ఎల్లంకి వంశీలతో పాటు ఇతర సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి,అభినందనలు తెలిపారు.

## పుట్ట మధు వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

- అధికారుల విధులకు సహకరించిన పుట్ట మధు
- పోలీసుల పనితీరును చూసి అభినందనలు



మంథని, అక్టోబర్ 28, మనం న్యూస్ : ఎన్నికల నేపథ్యంలో జిలాలో అన్ని చోట్లా ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగానే మంథని పట్టణం గంగపురిలో మంథని అభ్యర్థి పుట్ట మధుకర్ వాహనాన్ని వారి వెంట ఉన్న వాహనాలన్నింటిని శనివారం పోలీసులు తనిఖీ చేశారు. పోలీస్ అధికారులకు,సిబ్బందికి పుట్ట మధుకర్ సహకరించగా వారి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసుల విధులకు ఎటువంటి ఆటంకం కలగకుండా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ వాహనం పరిశీలనకు సహకరించారు. ఎన్నికల వేళ అక్రమ రవాణాను అడ్డుకోవడమే లక్ష్యంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన నేపథ్యంలో పోలీసుల పనితీరును చూసి ఆయన అభినందనలు తెలియజేశారు. ఇదే స్పూర్తితో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆయన అధికారుల ను సూచించారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన పోలీసులు



సుల్తానాబాద్, అక్టోబర్ 28, మనం న్యూస్ : సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోగల జూలపల్లి మండలం వచ్చే నెలలో జరిగే శాసనసభ ఎన్నికలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలను పరిశీలించిన సుల్తానాబాద్ సర్కిల్ సీఐ జగదీష్,జూలపల్లి ఎస్ఐ వెంకటకృష్ణ. ఈ సందర్భంగా సీఐ జగదీష్ మీడియాతో మాట్లాడుతూ వచ్చే నెల ఎలక్షన్స్ ఉండడం వల్ల పోలింగ్ కేంద్రాలని తనిఖీ చేయడం జరిగిందని పోలింగ్ కేంద్రాల్లో కరెంటు,మంచినీటి సౌకర్యం తదితరుల పరిసరాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

- ఎఐఎస్ఎఫ్



కరీంనగర్, అక్టోబర్ 28, (మనం న్యూస్): శాతవాహన యూనివర్సిటీ పరిధిలో వచ్చే నెల 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ శనివారం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ వరప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడిపల్లి హేమంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు నునావత్ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు సిలబస్ పూర్తి కాకముందే సెమిస్టర్ పరీక్షలను నిర్వహించడం వల్ల పరీక్షల రాయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు.

## వొడితెల ప్రణవ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట, అక్టోబర్ 28, (మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్‌ను జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రతి కార్యకర్త ఘన విజయం కోసం కృషి చేస్తామని హామీనిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రణవ్ గెలుపుకోసం అహర్నిశలు పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎగ్గేటి శంకర్, రమేష్, సదానందం, అశోక్, ఫయాజ్, లక్కీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు



రామగిరి, అక్టోబర్ 27, మనం న్యూస్ : రామగిరి మండలం, కల్వచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ దేవ రామస్వామి,మాజీ సింగరేణి ఉద్యోగి,రెడ్డి సంఘ నాయకులు గంట తిరుపతిరెడ్డి,పాలితం సత్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ పార్టీలో చేరగా,వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసీసీ సెక్రటరీ మాజీ మంత్రి,మేనిఫెస్టో కమిటీ చైర్మన్,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీదర్‌బాబు. ఈకార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్,కొలిపక సారయ్య, కండె పోషం తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ పెంచిన కారు

- జోరుగా బిఆర్ఎస్ ప్రచారం



తిమ్మాపూర్, అక్టోబర్ 28, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో కారు స్పీడ్ పెంచింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి తిరుగుతోన్న బిఆర్ఎస్ శ్రేణులు ప్రచారాన్ని విస్తృతంగా సాగిస్తున్నాయి. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రసమయి బాలకిషన్‌కు మద్దతు తెలుపాలని విజప్తి చేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్‌లోని సాయిబాబా ఆలయంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రావుల రమేష్ ఆధ్వర్యంలో బాలకిషన్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే బిఆర్ఎస్‌కు తిరిగి మద్దతునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ సర్పంచ్ కాటిక వినోద రాజమౌళి, ఉప సర్పంచ్ దామ అనురాధా కుమార్, ఎంపిటిసి సభ్యులు కొత్త తిరుపతిరెడ్డి, గ్రామ అధ్యక్షులు ఆవుదుర్తి రామకృష్ణ, బేతి శ్రీనివాస్‌రెడ్డితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డిఎల్‌పిఓ రాంబాబు



ముత్తారం, అక్టోబర్ 28, మనం న్యూస్ : ముత్తారం మండలంలోని దడియాపూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని శనివారం మంథని డిఎల్‌పి ఓ రాంబాబు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలన చేశారు. అసౌకర్యంగా ఉన్న విద్యుత్ సరఫరాను సౌకర్యవంతంగా చేయాలని మరుగుదొడ్లను రిపేరు చేపించి వాడుకంలోకి వచ్చే విధంగా రిపేరు చేయించాలని సిబ్బందికి సూచించారు. అయిన వెంట ఎంపీవో వేణుమాధవ్ పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్ ఉన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభకు 10 వేల మందిని తరలించాలి

- మంత్రి సత్యవతి రాథోడ్

గార్ల, అక్టోబర్ 28, (మనం న్యూస్): వచ్చే నెల 1 తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇల్లందు ప్రజా ఆశీర్వాద సభకు గార్ల మండలం నుండి 10 వేల మంది ప్రజలను తరలించి సభ జయప్రదం చేసేలానాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణోత్సవానికి మంత్రి సత్యవతి రాథోడ్ హజరై మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్ల పాలన ఒకెత్తు అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ 10 ఏళ్ళ పాలన ఒకెత్తుని వెనుకబడి ఉన్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ సారథ్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. మరింత అభివృద్ధికి మరోసారి ప్రజలు బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని బీఆర్ఎస్తోనే ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని మంత్రి అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణను అన్ని రంగాల్లో వెనుక బాటుకు గురి చేసిందని అన్నారు.



ప్రస్తుతం మ్యానిఫెస్టోలో ప్రకటించినవన్నీ రాబోయే రోజుల్లో ఖచ్చితంగా అమలు చేస్తామని400కే గ్యాస్ సిలిండర్తో పాటు రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం ఇవ్వనున్నట్లు ప్రస్తుతం రైతుబంధు ద్వారా ఎకరానికి రూ. 10 వేలు ఇస్తుండగా దానిని రూ. 16 వేలకు పెంచుకో బోతున్నామని ప్రతి కుటుంబానికి కేసీఆర్ భరోసా పేరుతో బీమా అందిస్తామని దాంతో పాటు ప్రస్తుతం ఇస్తున్న ఆసరా పింఛన్ను కూడా పెంచుకోబోతున్నామని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన పదేండ్లలోనే దేశంలో ఎక్కడ అమలు చేయని పథకాలను సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేశారని అన్నారు.గతంలో కరెంటు కోతలు ఉండేవని ఇప్పుడు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని రైతుబంధు రైతుబీమా సాగునీరు ఉచిత విద్యుత్ దళితబంధు కల్యాణలక్ష్మి షాదీముబారక్ ఆసరా పింఛన్లు గృహలక్ష్మి మిషన్ భగీరథ ఇలా అనేక పథకాలు పేదల కోసం రూపొందించి అమలు చేసిన ఘనత ఒక్క సీఎం కేసీఆర్కే దక్కిందని మంత్రి అన్నారు.64 ఏండ్లు రాష్ట్రన్ని పాలించిన కాంగ్రెస్ ఇలాంటి ఒక సంక్షేమ పథకమైనా అమలు చేసిందా అని ప్రశ్నించారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేవని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ బిజెపి ప్రజల ముందుకు వస్తున్నారని వాళ్ల వ్యవహారం అంతా కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా ఉంటుందని బిజెపి, కాంగ్రెస్ పార్టీల కుట్రలను ప్రజల తిప్పి కొట్టాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో ఇల్లందులో బిఆర్ ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జడ్పీ చైర్పర్సన్ ఆంగోత్ బిందు, బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, హరిసింగ్ నాయక్, రాజయ్య, ఎంపీపీ శివాజీ, రైతు సమన్వయ సమితి రాధాకృష్ణ, ఎంపిటిసి రమేష్, బీఆర్ఎస్ నాయకలు మన్యు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా వేట వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

గార్ల, అక్టోబర్ 28, (మనం న్యూస్): బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గార్ల మండల పరిధిలోని స్థానిక మర్రిగూడెం వేట వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం శ్రీదేవి భూదేవి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆశ్వీయుజ మాసంలో 15 రోజులపాటు శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది సర్వాలంకృతుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి సమేత శ్రీదేవి భూదేవి గోదాదేవి ఉత్సవ విగ్రహాలను పూల మాలలతో అలంకరించిన ప్రత్యేక పల్లకిలో ప్రతిష్టించి మేల తాళాలతో ఊరేగిస్తూ ఎదుర్కోళ్లు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం తలంబ్రాలు డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామ వాస్తవ్యులు మల్లెం వంశస్థులు వెంకట నారాయణ కమల మల్లం పరీకిషన్ నరేందర్ పద్మ దంపతులు తీసుకురాగా అన్నం అనిల్ పూజిత సముద్రాల శేషాచార్యులు జోష్నదేవి తాటికొండ తరుణ్ అభిజ్ఞ యాదగిరి శ్రీనివాస స్వామి వసుంధర నరేందర్ పద్మ వెంకట్ నారాయణ కమల దంపతులు పీటలపై కూర్చోగా కళ్యాణ తంతును అర్చకులు కండ్లకుంట్ల వెంకటాచార్యులు కృష్ణమాచార్యులు పవన్ కుమార్ రామాయణం శేషు స్వామి మధు రామస్వామి అచ్యుత్ ఆచార్య తరుణగిరి యాదగిరి స్వామి లు వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రం ప్రకారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మండప ప్రాంగణం మొత్తం వందలాది భక్త జనంతో కిటకిటలాడింది. గోవింద నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మొత్తం మార్మోగింది. కన్నుల పండుగ జరిగిన కళ్యాణ మహోత్సవానికి ఖమ్మం హైదరాబాద్ నల్లగొండ సూర్యాపేట మహబూబాబాద్ కోదాడ జిల్లాల నుండి వచ్చిన భక్తులు కళ్యాణ



తంతును తిలకించి భక్తిపారవశ్యంతో మునిగితేలారు. కళ్యాణం సందర్భంగా ఎస్సై బానోతు వెంకన్న పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పరుచూరి కుటుంబరావు కనకలక్ష్మి దంపతులు కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు లడ్డూ ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి నందనం కవిత, ఆలయ కమిటీ చైర్మన్ అమర్చంద్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ బూడిద రాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్, ఎంపీపీ శివాజీ చౌహన్, మర్రిగూడెం సర్పంచ్ భూక్యా బుజ్జి, గార్ల సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, రిటైర్డ్ ఐఆర్టిఎస్ అధికారి భూక్య కస్నానాయక్, పుల్ల ఖండం రమేష్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కనక శేఖరం, మళ్లీ బాబు, హరి, టీటీడీ ధర్మ ప్రచార కమిటీ సభ్యులు రాములు నాయక్, జితేందర్ అగర్వాల్, పుర ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత




దంతాలపల్లి, అక్టోబర్ 28, (మనంన్యూస్): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహబూబాబాద్ ఆదేశాల మేరకు దంతాలపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో శనివారం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల, దంతాలపల్లిలో మండల న్యాయ సేవా సంస్థ, తొర్రూరు అధ్వర్యంలో లో చట్టాలపై న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి మరియు చైర్మన్, మండల న్యాయ సేవ సంస్థ మట్ట సరిత ప్రసంగిస్తూ విద్యార్థులు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరం అని వివరించారు. అనంతరం దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామపంచాయతీ దగ్గర జరిగిన న్యాయ అవగాహన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ గ్రామస్తులు ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. వివిధ చట్టాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అడిగిన అనేక సందేహాలను నివృత్తి చేశారు. అలాగే పెద్ద ముప్పారం గ్రామంలో గల వృద్ధాశ్రమాన్ని న్యాయమూర్తి సందర్శించారు, ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సేవలు గురించి వృద్ధులకు వివరించారు. గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద పెన్షన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో దంతాలపల్లి ఎస్సై రమేష్ బాబు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైలపాక అశోక్, న్యాయవాదులు కృపావతి, విజయ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ద్రోహి రేవంత్ రెడ్డి

- తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోతు రవి నాయక్

కురవి, అక్టోబర్ 28, (మనం న్యూస్): టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లంబాడీల, గిరిజనుల ద్రోహి అని గుగులోతు రవినాయక్ అన్నారు. కురవి మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గిరిజనులను,లంబాడీలను ఉద్దేశించి వారు 1000 రూపాయలకు, గుడుంబాకు ఓట్లు వేస్తారు అంటూ వారి పట్ల చులకనగా మాట్లాడడం చాలా విచారకరం అని అన్నారు. జాతి కోసం అనేక పోరాటాలు చేసిన బెల్లయ్యానాయక్‌కి టికెట్ ఇవ్వాలని ఎల్ హెచ్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి లంబాడీ జాతి పట్లపై విదంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అంటే లంబాడీలు రేవంత్ రెడ్డి దృష్టిలో కేవలం ఓట్లు అమ్ముకునే వాళ్ళ మాదిరిగా కన్పిస్తున్నారా అంటూ మండిపడ్డారు. గిరిజన జాతి పట్ల హేళనగా మాట్లాడిన రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తక్షణమే టీపీసీసీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గిరిజన జాతి ప్రజలు రేవంత్ రెడ్డికి బుద్ధిచెప్పాలని అన్నారు. జాతి కోసం వీరోచిత పోరాటాలు చేసిన బెల్లయ్యనాయక్ పట్లనే రేవంత్ రెడ్డికి ఈ విధమైన అభిప్రాయం ఉంటే,సామాన్య గిరిజన ప్రజలపై రేవంత్ రెడ్డి ఎంత అక్కసు ఉందో దీనిని బట్టి అర్థం అవుతుంది. కొడంగల్ లో రేవంత్ రెడ్డికి గిరిజనులు తరిమికొట్టాలి అంటూ పిలుపునిచ్చారు. మరో సారి గిరిజనుల పై నోరు జారితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీరోల్ ఎంపీటీసీ తేజావత్ భోజ్యా నాయక్, గిరిజన జాతి నాయకులు బాదావత్ వీరన్న నాయక్, శ్రీనునాయక్, బాణోత్ యుగేందర్ నాయక్, అజ్మీర కిరణ్ నాయక్, మిట్టు నాయక్, సుమన్ నాయక్, కిస్టు నాయక్,రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి ఎం సరిత



మరిపెడ, అక్టోబర్ 28, (మనం న్యూస్): విద్యార్థులు చదువుతోపాటు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి ఏం సరిత అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో లోని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజజీవితంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రకంగా మనకు, మన బంధువులకు గాని, కోర్టులు, పోలీస్ స్టేషన్లోతో పని ఉంటుందన్నారు. అప్పుడు మనకు చట్టాలపై అవగాహన ఉన్నప్పుడు మాత్రమే మనకు నష్టం కాకుండా మన సమస్యలను మనమే పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు మనకు అందుబాటులో ఉన్న లాయర్లను న్యాయ సలహాలు తీసుకొని ముందుకు పోవాలని అన్నారు. లేనిచో అనేక ఇబ్బందులు, నష్టాలు, జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎస్సై పవన్ కుమార్, సాంఘిక సంక్షేమ హాస్టల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణా తరగతులకు హాజరవ్వాలి : కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, అక్టోబర్ 28, (మనం ప్రతినిధి): ఎన్నికల శిక్షణా తరగతులకు విధులను కేటాయించిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులో నిర్వహించే ఎన్నికల శిక్షణా తరగతులకు విధులు కేటాయించిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా స్కూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను విడతలవారీగా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే అధికారులకు తగు సమాచారం పంపేలా బల్క్ మెసేజ్ ప్రక్రియను వినియోగించుకోవాలని ఈ డిస్టిక్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు .ఈ సమావేశంలో జెడ్పి డిప్యూటీ సీఈఓ నర్మద సిపిఓ స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు

- సిఐ సత్యనారాయణ, ఎస్ఐ రమేష్ బాబు



దంతాలపల్లి, అక్టోబర్ 28, (మనం న్యూస్): ఎన్నికలను దృష్ట్యా కేంద్ర బలగాలతో మండల కేంద్రంలో కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూరు సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు కేంద్ర బలగాలు పనిచేస్తున్నాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంధ బస్తును ఏర్పాటు చేశామని ఎవరైనా ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది, బెటాలియన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువ లేనివి

- పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పోటీలు
- దంతాలపల్లి ఎస్ఐ రమేష్ బాబు



దంతాలపల్లి, అక్టోబర్ 28, (మనంన్యూస్): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా దంతాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో వ్రాత పోటీ నిర్వహించారు (సమర్ధ వంతమైన పోలిసింగ్ కోసం సాంకేతిక పరిజ్ఞాన వినియోగం) అనే అంశం పై పోటీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ఎస్ఐ రమేష్ బాబు పాల్గొని బహుమతులు అందగించారు ఈ పోటీల్లో మొదటి బహుమతి ఆర్. శ్రీవాణి1500,ద్వితీయ బహుమతి బి. కీర్తి1000తృతీయ బహుమతి అక్షయ 500,గెలుపొందరు వీరికి ఎస్ఐ రమేష్ బాబు మరియు ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి, దంతాలపల్లి, ఉపాధ్యాయులు యాకయ్య, శ్రీనివాస్, యాకమల్లయ్య, ప్రవీణ్, మధుకర్ అభినందనలు తెలిపిపోలీస్ శాఖ వారిచే నగదు బహుమతి అందించారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



గార్ల, అక్టోబర్ 28, (మనం న్యూస్): ఖమ్మం జిల్లా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇల్లందులో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ కేటాయించిన నాయకులు కార్యకర్తలందరం కలసి కట్టుగా పని చేసి బారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టిన రోజు బహుమతిగా అందిస్తామని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు.అనాధ శరణాలయంలో అనాథలకు బట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావుతోపాటుగా గార్ల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, గుండా వెంకట్ రెడ్డి, భూక్య నాగేశ్వరావు, జువ్వాజి శీను, జరుపుల పృథ్వి, బాపనపల్లి సుందర్, గూగులోత్ హరి, గార్ల మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుముల గంగా, పిల్లలమర్రి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు,

## పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైనట్టే

- యశస్విని రెడ్డిని స్వాగతిస్తున్నాం
- కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి




పెద్దవంగర, అక్టోబర్ 28, (మనం న్యూస్): పాల కుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా యశస్విని రెడ్డిని ప్రకటించడం స్వాగతిస్తున్నా మని, పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని మండల పా ర్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి అన్నారు. శనివారం మండలంలోని కొరిపల్లి గ్రామంలో ప్రతి ఇంటి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీలను మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, మండల యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణతో కలిసి ప్రజలకు వివరిస్తూ ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినందుకుగాను సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని అన్నారు,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి నేతృతవంలోని సబ్బండ వర్గాలకోసం అభివృద్ధి కోసం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి ఝాన్సీ యశస్విని రెడ్డి గెలుపు కోసం గ్రామ ప్రజలందరికి ఈ 6 గ్యారెంటీలు (1) మహాలక్ష్మి ప్రతీ నెల 2500 (2)రైతు భరోసా 15000 (3)యువ వికాసం విద్యార్థులకు 5లక్షల భరోసా (4)గృహ జ్యోతి (5) ఇందిరమ్మ ఇండ్లు (6) చేయూత ప్రతీ ఒక్కరికి 4000 ఆసరా పింఛన్ లను గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని, ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్సోజు సతీష్, నాయకులు ఎర్ర ఉపేందర్, ఎర్ర అనిల్, ఎర్ర సురేష్, ఎర్ర చందు, ఎర్ర నవీన్, ఎర్ర చరణ్, వెలిశాల గణేష్, రంగు రమేష్, కలకోటి వెంకన్న, ఉట్ల రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, రంగు కొమరయ్య, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కార్యకలాపాలను పర్యవేక్షించిన కలెక్టర్




మహబూబాబాద్, అక్టోబర్ 28, (మనం ప్రతినిధి): ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలోని ఎలక్షన్ కార్యకలాపాల విభాగాన్ని శనివారం జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి పర్యవేక్షించారు.కాల్ సెంటర్, సి విజిల్, సోషల్ మీడియా, మీడియా ధ్రువీకరణ మోనిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ల నిర్వహణ తీరును కలెక్టర్ సందర్శించి పర్యవేక్షించారు.24/7గా ఈ విభాగాలు పనిచేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బందికి సలహాలు ఇస్తూ అవగాహన పరచాలన్నారు. సిబ్బంది విధుల సమయాలను తప్పక పాటించాలన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతిరోజు టివిలో జిల్లాకు సంబంధించిన పాజిటివ్ కానీ నెగిటివ్ కానీ వచ్చిన సమాచారాన్ని రిజిస్టర్‌లో నమోదు చేయాలని, సంబంధిత అధికారులకు తెలియజేసి రిజిస్టర్‌లో సంతకం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పశుసంవర్ధక అధికారి సుదాకర్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఈడీమ్ ప్రశాంత్ ఉన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ద్వారా బంధనం



కురవి, అక్టోబర్ 28, (మనం న్యూస్): పాక్షిక చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని కురవి మండల కేంద్రంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ద్వారా బంధనం కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయ పూజారులు సిబ్బంది కావించారుఈ కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల నాగేశ్వరరావుతో ప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వక భేటీ



ఖమ్మం, అక్టోబర్ 28, (మనం న్యూస్): గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకులు పిట్టల నాగేశ్వరరావును కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మంలోని ఆయన నివాసానికి వెళ్లి భేటీ అయిచర్చించారు. రాష్ట్రంలో నిరంకుశ పాలనను అంత మొందిచేందుకు పొంగులేటి శీనన్నకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయ కులు చావా శివరామకృష్ణ ఉన్నారు.

## ఉప్పొంగిన అభిమానం..!

- క్యాంపు కార్యాలయంలో ఘనంగా శీనన్న జన్మదినోత్సవ వేడుకలు
- తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన పాట ఆవిష్కరణ



ఖమ్మం, అక్టోబర్ 28, (మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి 58వ జన్మదినోత్సవ వేడుకలను ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వందలాది మంది శీనన్న అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి శీనన్నతో కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పూలబొకేలు, పూల మొక్కలు, మెమోంటోలతో సత్కరించారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా శీనన్న కృతజ్ఞతలు తెలిపారు. 'సప్త స్వరాలు' ప్రత్యేకం ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, శీనన్న అభిమాని తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పొంగులేటి శీనన్నపై రూపొందింపజేసిన పాటను ఆవిష్కరించారు. అదేవిధంగా సప్త స్వరాల పేరుతో శీనన్న ఔన్నత్యాన్ని అక్షర రూపంలో పొందుపరిచిన జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డిని పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా అభిమానులు రూపొందించిన మరొక పాటను కూడా పొంగులేటి ఆవిష్కరించారు.

## జీవన సంధ్యా వృద్ధాశ్రమంలో శీనన్న జన్మదిన వేడుకలు

- నూరేళ్లు వర్ధిల్లాలని
- ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ...!



ఖమ్మం, అక్టోబర్ 28, (మనం న్యూస్): నిండు నూరేళ్ల వర్ధిల్లాలని. ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి 58వ జన్మదిన వేడుకలను ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమంలో మువ్వా యువసేనా బాధ్యులు సామినేని కృష్ణచైతన్య, పునాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టిన రోజు కేక్ ను కట్ చేశారు. అనంతరం ఆశ్రమంలోని సుమారు 100మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాలేరులో మంచి మెజారిటీతో గెలవాలని ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మువ్వా యువసేనా సభ్యులు కొప్పుల చంద్రశేఖర్, మద్ది కిశోర్ రెడ్డి, బోజెడ్ల రవికుమార్, నాగండ్ల బాబు భాస్కర్ చావా వినోద్, వడ్రాణపు కిశోర్, తాళ్లూరి రాజేష్, పసుపులేటి శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి



ఖమ్మం, అక్టోబర్ 28, (మనం బ్యూరో): ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, ఓటు అనే రెండు అక్షరాల పదందేశ భవిష్యత్తును మార్చేస్తుందని ఖమ్మం ము నిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్‌సురభిఅన్నారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అన్ని శాఖల ఉద్యోగులకు ఓటు హక్కు, సి. విజిల్ యాప్‌పై నిర్వహిం చిన అవగాహన కార్యక్ర మంలో మునిసిపల్ కమీషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉన్నది, సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఓటర్లు ప్రతిఒక్కరు తమ ఓటు గురించి అవగాహనకల్గి వుండాలని ఆయన తెలిపారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలన్నారు. సి. విజిల్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లం ఘనలు దృష్టికి వస్తే, వెంటనే సి. విజిల్ యాప్ ద్వారా సమాచారం అందించాలని ఆయన అన్నారు. సి. విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే, ఫిర్యాదు దారు వివరాలు గోప్యంగా ఉంచవచ్చని ఆయన తెలిపారు. డబ్బు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నైతికతతో ఓటు వేసేలా చైత న్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధి కారి జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా గెజిటెడ్ ఉద్యోగు ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అఫ్జల్ హసన్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరించాలి

- అదనపు కలెక్టర్ డి.మధుసూన్‌న నాయక్



ఖమ్మం, అక్టోబర్ 28, (మనం బ్యూరో): రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖరీఫ్ 2023-24 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై డిఆర్డిఓ, సహకారశాఖ, వ్యవసాయ, రైస్ మిల్లర్స్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్య సేకరణ కు జిల్లా వ్యాప్తంగా 230 ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్తా, తాలు, పొల్లు, మట్టి లేకుండా శుభ్రపరిచి కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, టార్పాలిన్, తూకం, తేమ పరీక్ష యంత్రాలు, టెంట్, త్రాగునీరు తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కావాల్సిన హమాలీలను అందుబాటులో ఉంచాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, అదనపు డిఆర్డిఓ జయశ్రీ, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ధాన్య సేకరణ కేంద్రాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శీనన్న పుట్టినరోజు సందర్భంగా రెడ్డిపల్లిలో భారీ రక్తదానం

- తల సేమియా బాధితుల కోసం నిర్వాహకుల ఏర్పాటు
- హాజరైన కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి



ఖమ్మం రూరల్, అక్టోబర్ 28, (మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రెడ్డిపల్లి లోని అమ్మ ఫంక్షన్ హాల్ లో శనివారం వంద మందితో భారీ రక్తదానం ఏర్పాటు చేశారు. శీనన్న పై అభిమానంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఈ రక్తదానం చేశారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. తొలుత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రేణులు జై పొంగులేటి, జై జై పొంగులేటి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం రక్తదానం చేసిన వారిని పొంగులేటి ప్రసాద్ రెడ్డి అభినందించారు. శీనన్నపై మీ అభిమానం మరువలేనిదని, ఆయన ఎప్పుడూ మీతోనే ఉంటారని అన్నారు. ఇదేస్ఫూర్తితో, ఉత్సాహంతో పాలేరులో భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నిర్వాహకులు ముత్తగూడెం సర్పంచ్ గోనె భుజంగరెడ్డి తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, చింతపల్లి సర్పంచ్ ముత్యం చిన్న కృష్ణారావు, తల్లంపాడు సర్పంచ్ శివారెడ్డి, కూర్మా రావు, రవికుమార్, నాయకులు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కొంపల్లి మహేష్, కన్నీటి వెంకన్న, కొమ్మినేని వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, లింగ శ్రీనివాసరావు, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, నాగండ్ల శ్రీను, అంబేద్కర్, పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 28, (మనం ప్రతినిధి): సమాజంలో శాంతి స్థాపన కోసం, అసాంఘిక శక్తులతో జరిగిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, ఓపెన్ హౌస్, మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల స్ఫూర్తితో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతామని, అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాలపై ఉందని తెలిపారు.

**- పట్టణంలో బైక్ ర్యాలీ..**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నూతన జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్, జయశంకర్ సెంటర్, 5 ఇంక్లైన్ మీదుగా పోలీసు అమరవీరుల స్థూపం వరకు బైక్ ర్యాలీ సాగింది. ఈ బైక్ ర్యాలీలో ఎస్పీ స్వయంగా పాల్గొని పోలీసు సిబ్బంది, యువతలో ఉత్సాహం నింపారు.

**- ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులు..**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా అర్ముడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే పోలీస్ అధికారులు, ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సందర్శించి, విద్యార్థులతో మమేకమయ్యారు. పోలీస్ శాఖ నిర్వహించే వివిధ ఆయుధాలు, అత్యాధునిక పరికరాల పట్ల



విద్యార్థులకు అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తిని నింపారు. పోలీస్ శాఖ కేసుల చేధనలో ఉపయోగించే సాంకేతికత, కమ్యూనికేషన్, బాంబు డిస్పోజల్, బాంబ్ డిటెక్షన్, వివిధ ఆయుధాలు, వేలిముద్రల సేకరణ, ఇతర పరికరాల గురించి వివరించారు.

**- మెగా రక్తదాన శిబిరం........**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ కిరణ్ ఖరే రక్తదానం చేసి బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, రెగ్యులర్ పోలీసింగ్‌తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తం చాలా అవసరమని అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు 150 మంది పోలీసులు, యువత, ప్రజలు రక్తదానం చేసి, విజయవంతం చేశారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఏ.ఆర్) శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ రాములు, డాక్టర్లు నవీన్, కిరణ్, శ్రీనివాస్, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

- అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 28, (మనం ప్రతినిది): భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అంగన్వాడి టీచర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బందితో ఓటు హక్కు వినియోగంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై ఓటర్ ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో ఓటు హక్కుకు అత్యధిక ప్రాధాన్యత ఉన్నదని అన్ని వర్గాల ప్రజలకు సమానహక్కుతో ఓటు హక్కు ఉందని, ప్రపంచంలో 200 దేశాలు ఉంటే అందులో కొన్ని దేశాలలో మహిళలకు ఓటు హక్కు కల్పించలేదన్నారు. కానీ భారత దేశం లో1947 నుండి మొదట 21 సంవత్సారాలు కలిగిన తదు



పరి 18 సం. నిండిన ప్రతీ ఒక్కరికీ ఆడ, మగ, తర్డ్ జెండర్, చదువు కున్నవారు, చదువు లేని వారు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించిన ఒకే ఒక్క దేశం భారతదేశం అన్నారు. ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవవచ్చునని తెలంగాణ రాష్ట్రంలో రాబోయే 8 నెలల్లో 4 సార్లు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం వస్తుందనీ ఓటు వేయడాన్ని ఒక బాధ్యతగా, గర్వంగా ఫీలు అవ్వాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాలు మీ ఇంటికి కేవలం 2 కిలోమీటర్ల దూరంలోనే ఉంటాయని, వికలాంగులు, వద్దులు ఉంటే ఓటు వేసేందుకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందనీ గత ఎన్నికలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 82 శాతం పోలింగ్ నమోదయిందని, నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు శనివారం ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, అంగన్వాడి టీచర్లు, అయాలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ పాండ్య నాయక్



ఖమ్మం, అక్టోబర్ 28, (మనం న్యూస్): కూసుమంచి మండలం కొక్యాతండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ పాండ్య నాయక్‌తో పాటు మరికొంతమంది ఆ పార్టీకి రాజీనామా చేశారు. వీరందరూ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌లోకి బీరోలు మాజీ సర్పంచ్ జయసింహా రెడ్డి



తిరుమలాయపాలెం, అక్టోబర్ 28, (మనం న్యూస్): మండలంలోని బీరోలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామసహాయం జయ సింహా రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మండల పర్యటనలో భాగంగా బీరోలు గ్రామానికి వెళ్లగా పార్టీ లోకి చేరారు. కండువా కప్పి పొంగులేటి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరరావు, రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివ రామ కృష్ణ, కొప్పుల అశోక్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లోకి కాంగ్రేస్ నాయకులు



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 28, (మనం న్యూస్): మండలంలోని సర్వేల్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 10మంది కుటుంబాలు శనివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలతో ఇవ్వని హామిలను అమలు చేసి మునుగోడు నియోజక వర్గానికి రూ. 570కోట్లతో అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు.మునుగోడు నియోజక వర్గం మరింత అభింవృద్ధి జరిగేందుకు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. మునుగోడు నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో బారీగా చేరుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో నాగవారి గూడెంకు చెందిన గుత్త కృష్ణరెడ్డి, సర్వేల్ గ్రామానికి చెందిన కత్తుల గాలయ్య, కొలను మారయ్య, వీరమల్ల శ్రీకాంత్, పంది పర్వతమ్మ, పంది కృష్ణయ్య, బోయ ఏల్లయ్య, కత్తుల మల్లయ్య, వీరమల్ల సాయమ్మ, కొలను రాములమ్మలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కూసుకుంట్ల సత్తిరెడ్డి, మన్నె ఇంద్రసేనారెడ్డి, వీరమల్ల వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, కుందారపు యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 28, (మనం న్యూస్): శనివారం స్టేషన్ ఘనపూర్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మన ప్రియతమ నేత స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రసంగించారు.

# ప్రజలు తమ ఓటు హక్కుతో అవినీతి ప్రభుత్వాన్ని పారద్రోలాలి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 28, (మనం న్యూస్): రాష్ట్రంలో త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుని, అవినీతిపరులను, అక్రమదారులను పారద్రోలాలని మాజీ ఐఏఎస్, జాగో తెలంగాణ కన్వీనర్ ఆకునూరి మురళి తెలిపారు. జాగో తెలంగాణ చైతన్య యాత్ర రెండవ రోజు కార్యక్రమం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్న నేపథ్యంలో పట్టణంలోని పలువురు మేదావులు, ప్రజలు, వామపక్ష నాయకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని మరోక సారి దోపిడి దారులకు అప్పగించవద్దని, జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తున్న వారిపై పోలీసుకేసులు పెట్టి భయందోళనకు గురి చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను



చాలాచోట్ల విద్యార్థుల్లేక మూసి వేశారని, ఈ విషయంపై సిఎం కేసిఆర్‌కు సోయిలేకుండా పోయిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య, ఉపాధిని కల్పించే వారికే ఓటు వేసి గెలిపించాలని, ఎవరెన్ని ప్రలోభాలకు గురి చేసిన లొంగకుండా, భారతరాజ్యంగం మనకు కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని స్వేచ్ఛగా వినియోగించు కోవాలని సూచించారు. అటు కేంద్రప్రభుత్వం కొందిమంది కార్పోరేట్లకు కొమ్ముకాస్తు వారి ఆస్తులను పదిలంగా పెంచుకునే స్వచ్ఛను కల్పిస్తున్నారని, మోడీ పాలనలో దేశ అప్పు 100 లక్షల కోట్ల అప్పులయ్యాయని పేర్కోన్నారు. ఇకనైన ప్రజలంతా చైతన్యవంతమై తమ నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు వినాయకరెడ్డి, లక్ష్మీ నారాయణ, గోవర్ధన్, జెవి చలపతిరావు, మండారి డేవిడ్ కూమార్, బాబు, వామ పక్ష నాయకులు పోలేబోయిన కిరణ్, గంట నాగయ్య, ప్రదీప్, వెంకన్న, భద్రయ్య, రమేష్, ఉమేష్, భరత్, ప్రవీణ్, ఆశోక్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## అధిక సాంద్రత పద్ధతుల్లో పత్తి సాగుపై క్షేత దినోత్సవం



కురవి, అక్టోబర్ 28, (మనం న్యూస్): కురవి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతుల్లో ప్రత్తి సాగు పై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి అధిక సాంద్రత పద్ధతుల్లో ప్రత్తి పంటలో రైతులు పాటించు యాజమాన్యం, దిగుబడులు గురించి రైతులకు వివరించడం జరిగింది. రాశి స్విఫ్ట్ క్షేత్రస్థాయిలో ప్రత్తి పంటను సందర్శించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశి ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేందర్ గౌడ్ మండల వ్యవసాయ అధికారి మంజుఖం, వ్యవసాయ విస్తరణ అధికారులు పున్నమి, దేవి, సీడ్స్ టెరిటరీ మేనేజర్ పెంతల రాజి రెడ్డి, పిఠ సంతోష్ నూజివీడు సీడ్స్ ట్రైలరింగ్ మేనేజర్ మురళి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వాహనాల తనిఖీలు

కొండపాక, అక్టోబర్ 28, (మనం న్యూస్): కొండపాక మండలంలో పలుచోట్ల పోలీసులు వాహనాల తనిఖీ కొనసాగిస్తున్నారు. శనివారం కొండపాకతోపాటు కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తొగుట సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్ బిఎస్ఎఫ్ పోలీసులు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వెలికట్ట క్రాస్‌రోడ్ వద్ద జనగామ రోడ్డుపై, కుకునూరుపల్లి, చిన్నకిష్టాపూర్ స్టేజి వద్ద రాజీవ్ రహదారిపై వాహనాల తనిఖీ చేశారు.

## అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి : నిమ్మల

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 28, (మనం న్యూస్): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్రం సిద్ధించిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాయని, దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలిపిన ఘనత సిఎం కేసిఆర్ కు దక్కుతుందని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం గడపగడపకు బిఆర్ఎస్ మ్యానిఫెస్టో మూడవ రోజు చేపట్టి కార్యక్రమానికి 26వ వార్డు కౌన్సిలర్ నిమ్మల స్రవంతితో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ సార థ్యంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్, మెడికల్ కళాశాలలు, కళ్యాణ లక్ష్మీ,షాదిముబారక్, గృహలక్ష్మీ, వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదల సాధికరతకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాలనలో విప్లవాత్మకమైన మార్పులను చేశారని, సూర్యాపేటలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మెడికల్ కళాశాల, ఎన్నో ఏళ్లనుండి రహదారిలో ట్రాఫిక్ సమస్యను రూపుమాపేందుకు రోడ్డు విస్తరణ పనులు, ముసి నీళ్లకు బదులుగా సాగర్‌నీటితో స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటికి అందించారని, యువతకు ఉపాధికల్పించేందుకు టాస్క్ ఐటి హబ్‌ను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజలు మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యకమంలో గొల్లగట్టు జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోడి సైదులు యాదవ్, తదితరులు పాల్గోన్నారు.

## నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని సబ్‌స్టేషన్



చేర్యాల, అక్టోబర్ 28, (మనం న్యూస్): చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలోని సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయి నాలుగు నెలలు గడిచినా ప్రారంభానికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి కత్తుల భాస్కర్‌రెడ్డి అన్నారు. గత నాలుగు నెలల ముందు సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేసినా నేటి వరకు కూడా కనెక్షన్ ఇచ్చి ప్రారంభించలేదన్నారు. వెంటనే కనెక్షన్ ఇచ్చి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులనంతా ఏకం చేసి పోరాటాలకు పిలుపునిస్తామన్నారు. దీని ద్వారా పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, కడవేరుగు గ్రామాల రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కనెక్షన్ ఇచ్చి ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## దుబ్బాకలో చెరుకు భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

- బీజేపి, బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు చేసిందేమీ లేదు
- సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు

మిరుదొడ్డి, అక్టోబర్ 28, (మనం న్యూస్): జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌స్వామిగౌడ్, మిరుదొడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం, అక్బర్‌పేట భూంపల్లి మండల అధ్యక్షులు బాల్‌నర్సుగౌడ్ అన్నారు. శనివారం మిరుదొడ్డి, అక్బర్‌పేట మండల కేంద్రాల్లో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని బిఆర్





ఎస్ పార్టీ, కేంద్రంలోని బీజేపి పార్టీలు ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ప్రజలను మోసం చేసేందుకే మరోసారి రఘునందన్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డిలు గ్రామాల్లో పర్యటిస్తున్నారన్నారు. ప్రజలు ఈసారి ఆలోచించి దివంగత నేత చెరుకు ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యకర్తలు సమిష్టిగా ఉంటూ ప్రజలను చైతన్యపరుస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నె భూపాల్‌గౌడ్, మహేష్, సుదర్శన్ రత్నారెడ్డి, నవాజ్, నరేష్, రాజు, అశోక్, బాలు, మల్లేశం, సుమలతతోపాటు ఉమ్మడి మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్రోహుల చేతిలోకి కాంగ్రెస్

- ఎమ్మెల్యే టికెట్‌కు రూ.5 కోట్లు: మంత్రి హరీష్



జనగాం, అక్టోబర్ 28, (మనం న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ద్రోహుల చేతిలోకి వెళ్ళిందని మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. అవినీతిపరుల పార్టీగా మారిందని విమర్శించారు. సొంత నియోజకవర్గాల్లో గెలవలేని కాంగ్రెస్ నేతలు తమపై పోటీ చేస్తారట అని ఎద్దేవా చేశారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా మంత్రులు హరీష్ రావు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఇంటికి వెళ్ళి బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరితో సయోధ్య కుదిర్చారు. ఇద్దరితో కలిసి సమావేశానికి హాజరైన హరీష్ రావు. ఓటుకు నోటు కేసులో పట్ట పగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అంటూ విమర్శలు గుప్పించారు. రూ. 50 కోట్లు పెట్టి టీపీసీసీ పదవిని కొనుక్కున్నాడని ఆ పార్టీకి చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డే అంటున్నాడని మండిపడ్డారు. ఐదు కోట్లు, పదేకరాల భూమికి ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. కాంగ్రెస్‌కు సగం సీట్లలో అభ్యర్థులు లేరని అన్నారు హరీష్ రావు. పక్క పార్టీల వైపు చూసే పరిస్థితి ఆ పార్టీలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే మోసానికి మారుపేరని, మాటలు ఎక్కువ చేతలు తక్కువ అని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి మహిళలను ఏడిపిస్తుందని విమర్శించారు. కడియం శ్రీహరి, రాజయ్య నాయకత్వంలో భారీ మెజారిటీతో బిఆర్ఎస్ను గెలిపించాలని కోరారు. తెలంగాణలో బీజేపీ డకౌట్, కాంగ్రెస్ రనౌట్, బీఆర్ఎస్ సెంచరీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ఈసారి రాబోయేది ప్రజాప్రభుత్వం

- ప్రజలందరి సంక్షేమ ప్రభుత్వం
- ఖమ్మం కాంగ్రెస్ గెలుపునకు పునాది కావాలి
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



ఖమ్మం, అక్టోబర్ 28, (మనం న్యూస్): కార్యకర్తలే తన బలమని. మధిర నియోజకవర్గ ప్రజలే తన ఊపిరి అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. వారి ఆకాంక్షలను నెరవేర్చడమే తన ఆశయమని ఆయన వెల్లడించారు. ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో సహచర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్దే తన ధ్యేయమని భట్టి పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ ప్రజానీకానికి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశా. చేస్తూనే ఉంటానని వ్యాఖ్యానించారు. ఈసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, ప్రజలందరి సంక్షేమ ప్రభుత్వమని ఆయన ధీమా వ్యక్తం చేశారు భట్టివిక్రమార్క. ఆశీర్వదించండి. అండగా ఉంటా అభివృద్ధి చేస్తా ప్రత్యేక తెలంగాణమ్మ ఫలాలను సబ్బండ వర్గాలందరికీ అందజేస్తానని భట్టి విక్రమార్క ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య యుద్ధం నడుస్తుందన్నారు భట్టి విక్రమార్క. యుద్ధంలో ప్రజలు గెలవాలని రాహుల్ గాంధీ కోరుకున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ప్రజలు గెలిచినట్లు అని ఆయన ప్రకటించారు. ప్రజలు కలలు కన్న తెలంగాణ రాకుండా పోయింది. తెలంగాణ వచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదు. భయం భయంగా బ్రతుకల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే. ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఖమ్మంలో ఏమి మాట్లాడాలన్న భయంగా ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ ఏర్పడడానికి ఖమ్మం నుంచే ప్రారంభం కావాలి. ఖమ్మం కాంగ్రెస్ గెలుపునకు పునాది కావాలి అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు.

# ఆ పార్టీని నమ్మి ఓటేస్తే ఆగం అవుతాం

- మోసం.. దగాకు మారుపేరు కాంగ్రెస్ పార్టీ: మంత్రి హరీశ్‌రావు

ఉట్నూర్, అక్టోబర్ 28, (మనం న్యూస్): మోసం. దగాకు మారు పేరు కాంగ్రెస్ అని, ఆ పార్టీని నమ్మి ఓటేస్తే ఆగం అవుతామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అధికారంలోకి వస్తే గిరిజన తండాలు, గూడేలను గ్రామపంచాయతీలుగా మారుస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మోసం చేస్తే. వాటిని నెరవేర్చింది మాత్రం కేసీఆర్ ప్రభుత్వమని గుర్తు చేశారు. కేసీఆర్ అంటేనే ఒక నమ్మకం అని పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఏజెన్సీలోని గిరిజన రైతులను ఆదుకున్నామన్నారు. రైతు బీమా మాదిరిగానే. భూమిలేని పేదలకు రూ.5లక్షల బీమా వర్తింప చేస్తామన్నారు. రైతులకు 3గంటల విద్యుత్ సరిపోతుందని రేవంత్‌రెడ్డి అంటున్నారన్నారు. 3గంటల కరెంట్ కావాల్సిన వాళ్లు కాంగ్రెస్‌కు.. 24 గంటల ఉచిత కరెంటు కావాలనుకునే వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటువేయాలని కోరారు. కాంగ్రెస్ పాలించే కర్ణాటకలో, బీఆర్ఎస్ పాలించే మహారాష్ట్రలో రైతులకు 24గంటల కరెంటు ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో ఆదిలాబాద్ అభివృద్ధి ఖిల్లాగా మారిందన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను గడప గడపకూ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పదేళ్ల నుంచి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తోందని. ఈ పదేళ్లలో కరవు లేదు. కర్ఫ్యూ లేదన్నారు. గతంలో ప్రభుత్వాలు రైతుల నుంచి డబ్బులు వసూలు చేసేవని, ఇప్పుడు కరెంటు బిల్లు లేదు, నీటి తీరువా బిల్లు చెల్లించాల్సిన పనిలేదని చెప్పారు. ఈ దేశంలో రైతులకు డబ్బులిచ్చిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తే ఎకరాకు రూ.16వేలు చొప్పున రైతు బంధు ఇస్తామన్నారు. ఏటా 10వేల మంది వైద్యులను దేశానికి తెలంగాణ అందిస్తోందని, ఐటీ ఉద్యోగాల కల్పనలో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని మంత్రి హరీశ్రావు వివరించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. డిసెంబరు 30న కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

## బీజేపి నాయకుల అసత్య ప్రచారాలపై చర్యలు తీసుకోవాలి

- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు



మిరుదొడ్డి, అక్టోబర్ 28, (మనం న్యూస్): దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై సోషల్ మీడియాలో బీజేపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ అక్బర్‌పేట భూంపల్లి మండల అధ్యక్షులు జీడిపల్లి రవి అన్నారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లి ఎస్ఐకి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డిపై బీజేపి నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, ర్యాకం శ్రీరాములు, చిట్టాపూర్ సర్పంచ్ రాజు, వీరారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బాలకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు బోయ శ్రీనివాస్, సతీష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు సెల్ఫీ పాయింట్స్ : కలెక్టర్




సూర్యాపేట అక్టోబర్ 28, (మనం ప్రతినిధి): జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు సెల్ఫీ పాయింట్స్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఓటు అవశ్యకతపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు 12 చోప్పున సెల్ఫీ పాయింట్స్ పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గాలు, మండలాలలో ప్రజలు రద్దిగా ఉండే ప్రాంతాలలో ఈ సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, తద్వారా ఓటు అవశ్యతపై ప్రజలకు అవగాహన కలుగుతుందన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు చాలా కీలకమైందని, అర్హతకలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు అశ్యకతపై టిఎస్ఎస్ కళాబృంద సభ్యులచే కళా ప్రదర్శనలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు ప్రియాంక, వెంకట్ రెడ్డి, నోడల్ అధికారి ఆశోక్, ఎన్నికల సిబ్బంది పాల్గోన్నారు.

### ప్రజావాణి రద్దు

ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించే ప్రజావాణిని ఎన్నికల సందర్భంగా, అధికారులు వారికి కేటాయించిన విధులలో నిమగ్నమై ఉన్నందున ఈ నెల 30 సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ

- రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి

దంతాలపల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్): తెలంగాణ రైతులపై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తూ,కపట ప్రేమ చూపిస్తుందని బీఆర్ఎస్ నాయకులు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి అన్నారు. రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేయడానికి వీల్లేదు, రైతు బంధు ఆపాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన దానికి నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వ హించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పాలిట కపట ప్రేమ చూపిస్తుందని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా,24 గంటల కరెంటు, నిరంతరం కాళేశ్వరం జలాలు, సరైన సమయంలో విత్తనాలు,పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ కేసీఆర్ రైతులను కడుపులో పెట్టి కాపాడుతుంటే,కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పాలిట రాబంధు పాలన తీసుకొచ్చి మళ్ళీగోస పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది అని మండిపడ్డారు.కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతిగా ఉందని అన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే కరెంటు కాటు తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యూత్ నాయకులు తొర్రూర్ మార్కెట్ డైరెక్టర్ వీరబోయిన కిషోర్ కుమార్, గుండే రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం

- ధర్మపురి, కొండగట్టు ఆలయాలు మూసివేత



చంద్రగ్రహణం సందర్భంగా జగిత్యాల జిల్లాలోని ప్రముఖ ఆలయాలను మూసివేశారు. ధర్మపురిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మధ్యాహ్నం మూసివేశారు. అంతకు ముందు ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తిరిగి ఆలయాన్ని ఆదివారం ఉదయం వేకువ జామున తెరిచి. సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఉదయం 9 గంటల నుంచి యథావిధిగా భక్తులను దర్శనాలకు అనుమతించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. కొండగట్టులోని ఆంజనేయస్వామి ఆలయాన్ని సైతం అర్చకులు, అధికారులు మూసివేశారు. ఆదివారం శుద్ధి, సంప్రోక్షణ తర్వాత భక్తులను ఆలయంలో స్వామివారి దర్శనానికి అనుమతించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా శనివారం అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత చంద్రగ్రహణం ఏర్పడనున్నది. ఈ పాక్షిక చంద్రగ్ర హణం దాదాపు గంటన్నర వరకు కొనసాగనున్నది.



## వీరు రైతులు కాదు..

### నారాయణఖేడ్, పరిగిలో కర్ణాటక రైతుల నిరసన..

### అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు

నారాయణఖేడ్, అక్టోబర్ 28 (మనం న్యూస్): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన రైతులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలు అమలు కావడం లేదంటూ ప్లకార్డులతో నారాయణఖేడ్‌లో నిరసన చేపట్టారు. తెలంగాణ పౌరులు కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని కర్ణాటక రైతులు నినాదాలు చేశారు. నిరసన చేస్తున్న వారిని స్థానిక కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారు. ప్లకార్డులను చించివేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాల వారిని చెదరగొట్టారు.

అనంతరం పలువురు కర్ణాటక రైతు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. తెలంగాణ వాసులు కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దని కోరారు. మరోవైపు స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. 'వీరు రైతులు కాదు. పెయిడ్ ఆర్టిస్టులు. తెలంగాణలో కాంగ్రెస్ హవా చూసి బీఆర్ఎస్ నాయకులు పెయిడ్ ఆర్టిస్టులతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు' అని ఆరోపించారు.

**పరిగిలోనూ ఆందోళన..**

వికారాబాద్ జిల్లా పరిగిలోనూ కర్ణాటకకు చెందిన పలువురు అన్నదాతుల నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు అమలు కావడం లేదంటూ ఆ పార్టీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. పరిగిలోని కొడంగల్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు రైతులు ర్యాలీ నిర్వహించారు. పరిగిలో రేవంత్ రెడ్డి రోడ్ షోకు ముందు కర్ణాటక రైతులు ఆందోళన చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇది గమనించిన స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు రైతుల నుంచి ప్లకార్డులు లాక్కున్నారు. దీంతో రైతులు, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం, ఉద్రిక్తత నెలకొంది.

## బీజేపీకి ఒక్కసారి అవకాశం కల్పించాలి

### తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కీలక పిలుపు

### దళిత జాతిని మోసం చేసిన మొట్టమొదటి వ్యక్తి కేసీఆర్: ఎమ్మెల్యే ఈటల ఫైర్



హైదరాబాద్, అక్టోబర్ 28 (మనం న్యూస్): బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే రాజకీయ పార్టీలు చూస్తున్నాయని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ, అవినీతి పార్టీలని, ఆ పార్టీల్లో బీసీలకు 20 స్థానాలు కూడా ఇవ్వలేదని మర్శించారు. దేశ చరిత్రలో తొలిసారిగా దళిత మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత బీజేపీదన్నారు. అమిత్ షా ప్రకటన చరిత్రాత్మకమని, బీసీ సమాజం ఆలోచించాలని, బీజేపీకి ఒక్కసారి అవకాశం కల్పించాలన్నారు. బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించినందుకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వర్గాల్లో పండుగ వాతావరణం నెలకొందని చెప్పారు.

**బీసీలకు బీజేపీలోనే రాజ్యాధికారం: ఈటల**

కేసీఆర్‌కు బీసీలంటే చిన్న చూపు అని బీజేపీ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మండిపడ్డారు. మరోవైపు దళిత జాతిని మోసం చేసిన మొట్టమొదటి వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీ సమాజాన్ని మోసం చేశాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా బీసీ ముఖ్యమంత్రి కాలేదని, బీజేపీ బీసీలకు రాజ్యాధికారం ఇస్తోందని అన్నారు.

ఓట్ల కోసమే బీసీ సమాజం కాదు.. రాజ్యాధికారం కోసం బీసీ సమాజం ఉండాలని ఈటల అన్నారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణలో గడీల పాలన నడుస్తోందని, ఏ ఆశయాల కోసం తెలంగాణ సాధించుకున్నామో ఆ ఆశయాలు నెరవేరలేదన్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరని చూడకుండా ప్రజలు బీజేపీకి ఓట్లేయ్యాలని పిలుపునిచ్చారు.

## దారుణం.. దూసుకెళ్లిన టిప్పర్..

### 90 గొర్రెలు మృతి

నాగార్జునసాగర్, అక్టోబర్ 28 (మనం న్యూస్): అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న గొర్రెల మందపై లారీ దూసుకెళ్లిన ఘటనలో 90 గొర్రెలు మృతి చెందాయి. ఈ సంఘటన నాగార్జున సాగర్ దయ్యాల గంటి వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దయ్యాల గంటి వద్ద టిప్పర్ అదుపుతప్పి ముందుగా ఆగి ఉన్న కారు, అంబులెన్స్‌ను ఢీ కొట్టి మాచర్ల నుంచి మిర్యాలగూడ వెళ్తున్న గొర్రెల మంద పైకి దూసుకెళ్లడంతో సుమారు 90 గొర్రెలు మృతి చెందాయి. ఎదురుగా వస్తున్న మార్కాపురం ఆర్టీసీ బస్సుకి తాకి ఆగడంతో పెను ప్రమాదం తప్పింది.



# కర్ణాటకకు వెళ్లి ఆరా తీద్దాం.. సిద్ధమా?

(మొదటిపేజీ తరువాయి)

తారకరామారావు పిలుపు ఇచ్చారు. అలాగే.. ఏదో వేలంపాట మాదిరిగా హామీలు ఇస్తున్న బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మొద్దని ప్రజల్ని ఆయన కోరారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో పాత్రికేయులతో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న సమస్యలు ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. అప్పుడు తెలంగాణా ఏ విధంగా ఉంది. ఇప్పుడు ఎలా ఉంది అనేది గమనించాలి. ఈ తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రం లో ఎన్నో మార్పులు చేసి చూపించాం. అనేక మోడల్స్ ఉన్నప్పటికీ.. దేశం మొత్తం ఇప్పుడు తెలంగాణనే అనుసరిస్తోంది. రాష్ట్ర జీఎస్డీపీ దేశంలో నంబర్ 1 స్థానంలో ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో 3వ స్థానంలో ఉంది. వ్యాక్సిన్లకు ప్రపంచ రాజధానిగా తెలంగాణ మారిపోయింది. అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజ్‌లు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే. ఐటీలో హైదరాబాద్ బెంగళూరును మించిపోయింది. 9 ఏళ్ల అభివృద్ధి ఇప్పుడు కళ్ల ముందు కనిపిస్తోందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మూడో సారి అధికారం ఇవ్వాలని అడుగుతున్నాం. ఎందుకంటే మేము చేసింది చెప్పి ఓట్లు అడుగుతున్నాం. కానీ ప్రతిపక్ష పార్టీలు ఏం చేస్తారో.. ఏం చేశారో చెప్పకుండా ఓట్లు అడుగుతున్నారు. బీజేపీ తొమ్మిదిన్నరేళ్ళలో తెలంగాణకు అన్యాయం చేసింది. మతాల పేరిట, ముస్లింలపైన దాడులు జరుగుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో బీఫ్ తిన్న, గడ్డం పెంచుకున్నా, జై శ్రీరామ్ అనకున్న ఇష్టానుసారంగా భౌతిక దా డులు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దోచుకుంది. కాంగ్రెస్ చేసిన పాపాలకు 58 ఏళ్లు తెలంగాణ బాధపడింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జాప్యం చేయడంతోనే వందల మంది యువకుల ప్రాణాలు కోల్పోయారు. ఏపీలో ఎలాగూ కాంగ్రెస్ పార్టీ కుప్పకూలింది. తెలంగాణలోనైనా నాలుగు సీట్లు వస్తాయని కాంగ్రెస్ ఆరాటం. కేంద్రంలో బీజేపీకి పదేళ్లు అవకాశం ఇచ్చారు. వారికి ఏళ్ల తరబడి అవకాశం ఇచ్చినా అభివృద్ధి చేసిందేమీ లేదు. అభివృద్ధి ఆధారంగా మేము ఓట్లు అడుగుతున్నాం. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న బీజేపీ హామీ ఏమైంది? 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామన్నారు.. ఏమైంది? కర్ణాటకను మోడల్‌గా కాంగ్రెస్ నేతలు చూపు



తున్నారు. కర్ణాటక రైతులు రాష్ట్రానికి వచ్చి ఆందోళన చేస్తున్నారు. వారికి మేము డబ్బులు ఇచ్చి తీసుకొచ్చామని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్‌కు నా ఛాలెంజ్. ఒకే బస్సులో కర్ణాటక వెళ్దాం. అక్కడి రైతులకు కరెంట్ ఇస్తున్నారో లేదో అడుగుదాం. రైతుల పరిస్థితి ఆరా తీద్దాం.. సిద్ధమా?' అని కేటీఆర్ సవాల్ విసిరారు. కరోనా తర్వాత దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిందన్న కేటీఆర్.. అత్యంత పేదల దేశంగా భారత్ మారిందన్నారు. అయితే.. ఆర్థిక వృద్ధి రేటులో తెలంగాణ 5స్థానంలో ఉందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్న ఆరోపణలు సరికాదన్నారు. రుణాలు తెచ్చి ఉత్పత్తి రంగాల్లో పెట్టుబడులు పెట్టామని.. మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టుల మీద, కరెంట్ మీద మాత్రమే సీఎం కేసీఆర్ ఖర్చు పెట్టారు. అదే కర్ణాటకలో చూసుకుంటే.. రైతులు కరెంట్ కోసం ధర్నాలు చేస్తున్నారు. తెలంగాణలో అలాంటి పరిస్థితులు లేవు' అని కేటీఆర్ తెలిపారు. 'ఉద్యోగాల విషయంలో వృద్ధి సాధించాం. టీఎస్పీ ఎస్సీ ద్వారా 2 లక్షల 20 వేల ఉద్యోగాలకుగానూ.. లక్షలకుపైగా ఉద్యోగాలిచ్చాం. 2014 నుంచి ఇప్పటిదాకా లక్షా 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. దేశంలో ఇంతకంటే వేగంగా ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం ఏదీ లేదు' అని కేటీఆర్ ప్రకటించుకున్నారు. బీజేపీ, కాంగ్రెస్‌ల వేలంపాట మాదిరిగా హామీలు ఇస్తున్నాయని, మేం మాత్రం చేసిన అభివృద్ధిని చూపించి అధికారం అడుగుతున్నామని మరోమారు కేటీఆర్ అన్నారు. కేసీఆర్ను తెలంగాణ ప్రజలు ఆశీర్వదించాలి.. మళ్లీ మాకు అధికారం ఇవ్వాలని మాత్రమే కోరుతున్నామన్నారు కేటీఆర్.

**మేడిగడ్డ బ్యారేజ్ ఘటనపై స్పందించిన మంత్రి కేటీఆర్**

అలాగే మేడిగడ్డ బ్యారేజ్ ఘటనపై మంత్రి కేటీఆర్ స్పందించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కట్టి పదేళ్లు పూర్తయ్యింది. ప్రజలకు సంబంధించి ఒక్కపైసా వృథాకాదు. ఒక్కపైసా భారం పడకుండా ఏజెన్సీనే పూర్తి చేస్తుంది. 28లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకొని బ్యారేజ్ నిలబడింది. ఇటీవల బ్యారేజ్‌ను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ పరిశీలించింది. కాళేశ్వరం చివరి ఆయకట్టుకు నీళ్లు అందుతున్నాయి. ఎన్నికల సమయంలో పార్టీల విమర్శలు సరికాదు అని అన్నారు.

## నేడు ఆలేరులో సీఎం ప్రజా ఆశీర్వాద సభ



ఆలేరు, అక్టోబర్ 28 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేడు (ఆదివారం) ఆలేరు పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంత్రి రియల్ ఎస్టేట్‌లో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. సభ ఏర్పాటు కోసం ఇప్పటికే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సభ వేదికతో పాటు పెద్ద ఎత్తున భారీ కేడ్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా భారీ ఎల్ఈడి స్క్రీన్‌లు, లైట్లు, హోర్డింగులు, సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేశారు.

**లక్ష మందితో ప్రజా ఆశీర్వాద సభ**

ప్రజా ఆశీర్వవాద సభకు నియోజకవర్గంలోని 8 మండలాల నుంచి ప్రజలను భారీగా తరలించి లక్ష మందికి తగ్గకుండా సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడిద భిక్షమయ్య గౌడు తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మొత్తం 22 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణం చదును చేశారు. సభ ప్రాంగణంనకు లక్ష మంది సభకు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

**ఆరుట్ల ప్రాంగణంగా నామకరణం..**

నేడు నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభ ప్రాంగణాన్ని ఈ ప్రాంతానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులు ఆరుట్ల కమలాదేవి,రామ చంద్రారెడ్డిల స్ఫూర్తితో వారిని స్మరించుకుంటూ సభా ప్రాంగణాన్ని ఆరుట్ల సభా ప్రాంగణంగా నామకరం చేస్తున్నట్లు వారు తెలిపారు.

**సభ ప్రాంగణం, ఏర్పాట్ల పరిశీలన**

ఆరుట్ల సభా ప్రాంగణాన్ని శనివారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ సభా ప్రాంగణాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా హెలిప్యాడ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రజలకు మంచినీరు వంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

**భారీగా పోలీసు బందోబస్తు**

సీఎం సభ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బలగాలను సుమారు 700 మందిని మోహరించనున్నట్లు సమాచారం. ఇందుకోసం అడిషనల్ సీపీలు 7 మంది. సీఐలు 20, ఎస్సులు 40, ఏఎస్ఐ లు 7గురు, 170 కానిస్టేబుల్లు 35, హోంగార్డులు 40,మహిళా కానిస్టేబుల్లు 140, ట్రాఫిక్ పోలీసులు 100, బాంబ్ స్క్వాడ్, ఏఆర్ 3 ప్లాటున్ల సిబ్బంది 350మంది పాల్గొననున్నాట్లు పోలీస్ అధికారులు తెలిపారు. సభా ప్రాంగణంలోని కట్టుదిట్టమైన భద్రత విషయంలో రాచకొండ సీపీ వీరేంద్ర సింగ్ చౌహన్ పర్యవేక్షిస్తున్నారు.

## కాంగ్రెస్ అంటే నయవంచన

మహబూబాబాద్, అక్టోబర్ 28 (మనం ప్రతినిధి): ప్రజలలో కాంగ్రెస్ పార్టీ అంటే నయవంచన అని, బిఆర్ఎస్ పార్టీ అంటే ఒక నమ్మకమని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ సభను విజయవంతం చేసిన మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో కెసిఆర్ సభ ఎంతో ఉత్సాహాన్ని నింపిందని అంచనాలకు మించి సీఎం సభకు ప్రజలు తరలి వచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ బీజేపీ పార్టీలు కనుమరుగు కావడం ఖాయమని రైతు బంధు వద్దు సంక్షేమ పథకాలు ఆ పండి అంటూ కాంగ్రెస్ లేఖలపై అన్నదాతలు ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. గిరిజనులను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సీఎం కెసిఆర్ పాలనలో గిరిజనుల ఆత్మ గౌరవం పెరిగింద న్నారు. వెయ్యి రూపాయలు ఇచ్చి గుడంబా పోస్తే ఓట్లు వేసే వారు గిరిజనులు అనే అహంకార పూరిత మాటలు కాంగ్రెస్ నాయకులవని రేవంత్ రెడ్డి గిరిజనులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెసోళ్లను నమ్మితే మోసపోతామని రైతులకు పింఛన్ దారులకు కేసీఆర్ అండగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పథకాలను కాంగ్రెస్ కాపీకొడుతోందని మంత్రి ఆరోపించారు. బిఆర్ఎస్ అద్భుతమైన మేనిఫెస్టోతో ప్రజల్లోకి దూసుకు పోతున్నదనిరైతు బంధు సృష్టికర్త కేసీఆర్ వచ్చే సారి 16వేలు ఇవ్వనోతున్నామన్నారు.

గతంలో ప్రభుత్వాలు రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తే సీఎం కెసిఆర్ రైతులకు డబ్బులు ఇస్తు న్నారని మంత్రి అన్నారు. ప్రభుత్వంపై ఏటా 13వందల కోట్ల రూపా యల అదనపు భారం పడబోతున్న 400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబో తున్నామని సౌభాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు 3వేలు రేషన్ కార్డులు ఉన్న వాళ్లకు 6కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామని మంత్రి అన్నా రు. రైతు బీమా లాగానే 5లక్షల బీమా కోటి కుటుంబాలకు మందికి చెయ్యబోతున్నమని బిఆర్ఎస్ గెలిచాక ఆసరా పింఛన్లు 5వేలు చేయబోతున్నమని ఆరోగ్య శ్రీ ద్వారా 15లక్షల చికిత్స ఉచితంగా అందించబోతున్నమని అన్నారు. కాంగ్రెస్‌ను 11 సార్లు గెలిపిస్తే వ్యవసాయం దండగ చేశారని 11 సార్లు రైతు బంధు ఇచ్చి వ్యవసాయం పండుగ చేసింది సీఎం కేసీఆర్ అని అన్నారు.



## కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తాం

### రైతు జేఏసీకి కేటీఆర్ హామీ

### కామారెడ్డి రైతులతో భేటీ..

### రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అండగా ఉంటామని మంత్రి కేటీఆర్ భరోసా

హైదరాబాద్, అక్టోబర్ 28 (మనం న్యూస్): భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే.తారక రామారావుతో కామారెడ్డి రైతు జేఏసీ బృందం శనివారం ప్రగతి భవన్‌లో భేటీ అయింది. మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనను వెంటనే రద్దు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికే రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మాస్టర్ ప్లాన్ని రద్దు చేస్తున్నట్లు గతంలోనే మున్సిపల్ శాఖ తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. మరోసారి డీటీసీపీ అధికారులతో మాట్లాడిన కేటీఆర్.. ప్రస్తుతం అమలులో ఉన్న పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే నడుచుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మాస్టర్ ప్లాన్ రద్దుకు సంబంధించి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నట్లు తెలిపిన కేటీఆర్‌కు రైతు జేఏసీ ధన్యవాదాలు తెలిసింది. రైతు జేఏసీ నిరసన కార్యక్రమాల సందర్భంగా నమోదైన కేసులను కూడా సానుకూలంగా పరిశీలించి ఎత్తేసే చర్యలు తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు స్థానిక జిల్లా ఎస్పీ నుంచి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర డీజీపీతో మాట్లాడారు.

## కాంగ్రెస్‌తో పొత్తుపై వాళ్లదే ఫైనల్ డెసిషన్

### సీతారాం ఏచూరి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, అక్టోబర్ 28 (మనం న్యూస్): కాంగ్రెస్, వామపక్షాల పొత్తు, అసెంబ్లీ సీట్ల సర్దుబాటు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ అధిష్ఠానం చెరో రెండు సీట్లు వామపక్షాలకు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు కాంగ్రెస్ వర్గాలు ఇటీవల వెల్లడించాయి. మరోవైపు ఇవాళ కాంగ్రెస్‌తో వామపక్షల పొత్తులపై సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌తో చర్చలు జరుగుతున్నాయని ఆయన స్పష్టంచేశారు. కాంగ్రెస్‌తో పొత్తుపై రాష్ట్ర కమిటీదే నిర్ణయమని, సీట్ల కేటాయింపుపై కూడా రాష్ట్ర కమిటీదే నిర్ణయం అని అన్నారు.

## రాహుగ్రస్త చంద్రగ్రహణం..

అమరావతి/హైదరాబాద్, అక్టోబర్ 28 (మనం న్యూస్): కుమార పౌర్ణమి (పర్వదినం) పురస్కరించుకుని శనివారం రాత్రి రాహుగ్రస్త ఖండగ్రాస చంద్రగ్రహణం ఏర్పడనుంది. తెలుగు రాష్ట్రాల్లో పాక్షిక చంద్రగ్రహణం కారణంగా గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేస్తున్నట్టు అధికారులు తెలిపారు. సంప్రోక్షణ అనంతరం తిరిగి ఆదివారం ఉదయం ఆలయాలు తెరుచుకోనున్నాయి.

**తిరుమలలో..**

తిరుమల శ్రీవారి ఆలయాన్ని శనివారం రాత్రి 7.05 గంటలకు తితిదే అధికారులు మూసివేశారు. 29వ తేదీ తెల్లవారుజామున 1.05 నుంచి 2.22 గంటల మధ్య పాక్షిక చంద్రగ్రహణం పూర్తవుతుంది. తెల్లవారుజామున 3.15 గంటలకు ఏకాంతంగా శుద్ధి, సుప్రభాతసేవ నిర్వహించి ఆలయ తలుపులు తెరుస్తారు. గ్రహణం కారణంగా 28న సహస్ర దీపాలంకార సేవ, వికలాంగులు, వృద్ధులకు కల్పించే స్వామివారి దర్శన సదుపాయాలను తితిదే రద్దు చేసింది. తిరుమలలోని వెంగమాంబ అన్నప్రసాద సత్రాన్ని కూడా తితిదే మూసివేసింది. ప్రత్యామ్నాయంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్నారు.

పాక్షిక చంద్రగ్రహణం నేపథ్యంలో విజయవాడ దుర్గగుడిలో ఆదివారం ఉదయం 9గంటల వరకు దర్శనాలు నిలిపివేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

ఆదివారం ఉదయం 7గంటల వరకు శ్రీశైలం మల్లన్న ఆలయంలో భక్తులకు దర్శనాలు, ఆర్జిత సేవలు నిలిపివేత.

ఆదివారం ఉదయం 8గంటల వరకు సింహాచలం ఆలయం మూసివేత.

ఒంటిమిట్ట, దేవునికడప, గండి ఆంజనేయస్వామి ఆలయాలను ఆదివారం ఉదయం వరకు మూసివేయనున్నారు.

మేష, కర్కాటక, సింహరాశుల వారు, అశ్వినీ నక్షత్రంలో జన్మించిన వారు గ్రహణం చూడరాదని పండితులు చెబుతున్నారు.

కృష్ణాజిల్లా మోపిదేవిలో కొలువైన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం స్వామివారికి దీపారాధన అనంతరం ఆలయ తలుపులు మూసివేశారు. సంప్రోక్షణ అనంతరం ఆదివారం ఉదయం 8గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.

**వేములవాడ, గద్వాల జోగులాంబ ఆలయాల మూసివేత**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని చంద్రగ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం మూసివేశారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గర్భగుడి ద్వారాన్ని, ఆలయ ప్రధాన ముఖద్వారాన్ని అధికారుల సమక్షంలో మూసేశారు.

**గద్వాలలో జోగులాంబ ఆలయాల మూసివేత**

జోగులాంబ- గద్వాల జిల్లా అలంపూర్లోని శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను చంద్రగ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం ఐదు గంటలకు మూసివేశారు. ఆదివారం ఉదయం 5:30 గంటలకు ఆలయ శుద్ధి, మహాసంప్రోక్షణ చేసిన తర్వాతఉదయం 9 గంటలకు మహా మంగళ హారతితో భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు.

# నెదర్లాండ్స్ బ్యాటింగ్ వైఫల్యం..

- ఆదుకున్న కెప్టెన్.. బంగ్లా ముందు ఈజీ టార్గెట్

భారత క్రికెట్ మక్కా ఈడెన్ గార్డెన్ వేదికగా బంగ్లాదేశ్తో జరుగుతున్న మ్యాచ్లో నెద ర్లాండ్స్ తడ బడింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్.. నిర్ణీత 50 ఓవర్లలో 229 పరుగులకు ఆలౌట్ అయింది బంగ్లా పేసర్ల ధాటికి డచ్ టాపార్డర్ కుప్పకూలగా కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (89 బంతుల్లో 68, 6 ఫోర్లు) తో పాటు సిబ్రండ్ (61 బంతుల్లో 35, 3 ఫోర్లు)లు బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడి నెదర్లాండ్స్కు గౌరవప్రదమైన స్కోరును అందించారు. బంగ్లా బౌలర్లలో టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, షోరిఫుల్ ఇస్లాంలు తలా రెండు వికెట్లు పడగొట్టారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన నెద ర్లాండ్స్కు రెండో ఓవర్లోనే తొలి షాక్ తగిలింది. ఓపెనర్ విక్రమ్జిత్ సింగ్ (3)ను టస్కిన్ అహ్మద్ తాను వేసిన మొదటి ఓవర్లోనే ఔట్ చేసి బంగ్లాకు ఫస్ట్ బ్రేక్ ఇచ్చాడు. మరుసటి ఓవర్లో షోరిఫుల్ ఇస్లాం.. మ్యాక్స్ ఓడౌడ్ను డకౌట్ చేశాడు. నాలుగు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన నెదర్లాండ్స్ను వెస్లీ బరెసి (41 బంతుల్లో 41, 8 ఫోర్లు) ఆదుకున్నాడు. కొలిన్ అకర్మన్ (15) తో కలిసి మూడో వికెట్కు 59 పరుగులు జోడించాడు. కానీ 14వ ఓవర్ వేసిన ముస్తాఫిజుర్ నెదర్లాండ్స్కు మరో షాకిచ్చాడు. క్రీజులో కుదురుకున్న బరెసిని పెవిలియన్కు పంపాడు. ఆ మరుసటి ఓవర్లోనే షకిబ్ అల్ హసన్.. అకర్మన్ను ఔట్ చేశాడు.

### ఆదుకున్న కెప్టెన్..

63కే నాలుగు వికెట్లు కోల్పోయిన డచ్ టీమ్ను కెప్టెన్ ఎడ్వర్డ్స్ ఆదుకున్నాడు. బస్ డీ లీడె (32 బంతుల్లో 17) తో కలిసి ఐదో వికెట్కు 44 పరుగులు జత చేశాడు. బంగ్లా స్పిన్నర్లతో పాటు పేసర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీని టస్కిన్ అహ్మద్ విడదీశాడు. లీడె నిష్క్రమించిన తర్వాత సిబ్రండ్తో జట్టుకట్టిన ఎడ్వర్డ్స్.. స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. ఈ జోడీ ఆరో వికెట్కు 78 పరుగులు జోడించింది. 78 బంతుల్లో అర్థ సెంచీర పూర్తిచేసిన ఎడ్వర్డ్స్కు వరల్ కప్లో ఇది రెండో అర్థ సెంచరీ. వన్డే కెరీర్లో 15వది. ఈ క్రమంలో నెదర్లాండ్స్ తరఫున అత్యధిక అర్థ సెంచరీలు చేసిన ఆటగాడిగా ఎడ్వర్డ్స్ రికార్డులకెక్కాడు. చివరి ఓవర్లలో ఎడ్వర్డ్స్ నిష్క్రమించడంతో లోయరార్డర్ కూడా తడబడింది. సిబ్రండ్ను మెహిది హసన్ వికెట్లు ముందు దొరకబుచ్చుకున్నాడు. లోగాన్ వాన్ బీక్ (16 బంతుల్లో 23 నాటౌట్, 2 ఫోర్లు, 1 సిక్సర్) బ్యాట్ ఝుళిపించడంతో డచ్ స్కోరు 200 పరుగుల మార్కు దాటింది.

## కేవలం రెండు బంతుల్లోనే 21 పరుగులు చేసిన ఆస్ట్రేలియా..!



న్యూఢిల్లీ: వన్డే ప్రపంచకప్–2023లో భాగంగా న్యూజిలాండ్తో జరుగుతున్న మ్యాచ్లో ఆస్ట్రేలియా జట్టు కేవలం రెండు లీగల్ బంతుల్లోనే 21 పరుగులు చేసింది. న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీ వేసిన తన రెండో ఓవర్లో ఈ అరుదైన ఘటన చోటు చేసుకుంది. హెన్రీ వేసిన రెండో ఓవర్ తొలి లీగల్ బంతిని ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్ సిక్సర్గా మలిచాడు. తర్వాత హెన్రీ నోబాల్ వేశాడు. బ్యాటర్లు ఒక పరుగు కూడా చేశారు. బాల్ కౌంట్ కాకుండానే రెండు పరుగులు వచ్చాయి. ఆ తర్వాత బంతిని కూడా హెన్రీ నోబాల్గా వేశాడు. ఆ బంతిని ట్రావిస్ హెడ్ సిక్సర్గా మలిచాడు. దాంతో బాల్ లెక్కలోకి రాకుండానే మరో 7 పరుగులు వచ్చాయి. అప్పటికే సింగిల్ లీగల్ డెలివరీకి 15 పరుగులు వచ్చినట్లయ్యింది. ఆ తర్వాత హెన్రీ లీగల్ బాల్ వేసినప్పటికీ హెడ్ మరో సిక్సర్ బాదాడు. దాంతో కేవలం రెండు లీగల్ బంతుల్లో ఆస్ట్రేలియా 21 పరుగులు రాబట్టింది.

# ఇంగ్లండ్‌తో మ్యాచ్.. హార్దిక్ పాండ్యా దూరం!

# టీమిండియా మాస్టర్ ప్లాన్!




వన్డే ప్రపంచకప్ 2023లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. లక్నో వేదికగా ఆదివారం డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్తో జరగనున్న మ్యాచ్లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటికే లక్నో చేరిన టీమిండియా నెట్స్లో తీవ్రంగా శ్రమిస్తోంది. చీలమండ గాయంతో న్యూజిలాండ్తో జరిగిన గత మ్యాచ్కు దూరంగా ఉన్న స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా.. రేపటి మ్యాచ్ కూడా ఆడటం లేదు. ప్రస్తుతం ఎన్సీఏలో చికిత్స తీసుకుంటున్న అతను.. మరో 3 మ్యాచ్ల వరకు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. హార్దిక్ దూరమవడం టీమిండియాకు పెద్ద లోటుగా మారింది. అటు బ్యాటింగ్.. ఇటు బౌలింగ్లో ఎక్స్ట్రా ఆప్షన్ లేకుండా పోయింది. న్యూజిలాండ్తో మ్యాచ్లో హార్దిక్ స్థానాన్ని భర్తీ చేసేందుకు టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్ అయిన సూర్యకుమార్ యాదవ్తో పాటు ప్రధాన పేసర్ మహమ్మద్ షమీని తుది జట్టులోకి తీసుకొచ్చింది. పేస్ ఆల్రౌండర్ అయిన శార్దూల్ ఠాకూర్ను పక్కనపెట్టింది. ఇంగ్లండ్తో మ్యాచ్లోనూ ఇదే కాంబినేషన్నే కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్పిన్ వికెట్ అయితే మాత్రం అశ్విన్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఎవరూ వచ్చినా హార్దిక్ పాండ్యా లేకపోవడంతో టీమిండియాకు ఆరో బౌలింగ్ ఆప్షన్ లేకుండా పోయింది. న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో ఈ విషయం స్పష్టంగా తెలుసొచ్చింది. ఇంగ్లండ్తో మ్యాచ్లో ఈ సమస్య తలెత్తకుండా ఉండేందుకు టీమిండియా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తోంది.

ఆరో బౌలింగ్ ఆప్షన్ను భర్తీ చేసేందుకు పార్ట్ టైమ్ బౌలర్లను సిద్ధం చేస్తోంది. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతో పాటు సూర్యకుమార్ యాదవ్, శుభ్మన్ గిల్తో ఒకటి రెండు ఓవర్లు వేయించాలనే ప్రణాళికలు రచిస్తోంది. మీడియం పేసర్ అయిన విరాట్ కోహ్లీ ఇప్పటికే ఈ టోర్నీలో బౌలింగ్ చేశాడు. బంగ్లాతో మ్యాచ్లో గాయపడి మైదానం వీడిన హార్దిక్ పాండ్యా ఓవర్ను కోహ్లీనే పూర్తి చేశాడు. గతంలోనూ కోహ్లీకి బౌలింగ్ చేసిన అనుభవం ఉంది. సూర్యకుమార్ యాదవ్ సైతం దేశవాళీ క్రికెట్తో పాటు ఐపీఎల్లోనూ బౌలింగ్ చేశాడు. కానీ శుభ్మన్ గిల్ మాత్రం ఇప్పటి వరకు బౌలింగ్ చేయలేదు. శుక్రవారం ఆప్షనల్ ప్రాక్టీస్ అయినప్పటికీ ఈ ముగ్గురు నెట్స్లో బౌలింగ్ ప్రాక్టీస్ చేశారు. రోహిత్, శ్రేయస్ అయ్యర్లకు సూర్య అరగంటకు పైగా బౌలింగ్ చేశాడు. అతని బౌలింగ్కు అశ్విన్ ఫిదా అయ్యాడు. శుభ్మన్ గిల్.. మహమ్మద్ సిరాజ్కు 30 నిమిషాల పాటు బౌలింగ్ చేశాడు. తన బౌలింగ్తో సిరాజ్ను ఇబ్బంది పెట్టాడు. కోహ్లీ సైతం అర గంటకు పైనే బౌలింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఈ ముగ్గురితో హార్దిక్ లేని లోటును భర్తీ చేసేందుకు టీమిండియా ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.


## న్యూజిలాండ్ తరఫున ఫాస్టెస్ట్ వరల్డ్ కప్ సెంచరీ..

- తన రికార్డును తనే బ్రేక్ చేసిన రచిన్ రవీంద్ర




న్యూఢిల్లీ: వన్డే వరల్డ్కప్–2023లో రికార్డుల మీద రికార్డులు నమోదవుతున్నాయి. టీమ్ హయ్యెస్ట్ స్కోర్స్, హయ్యెస్ట్ సెంచరీస్, ఫాస్టెస్ట్ సెంచరీస్ ఇలా వరుసగా రికార్డుల మోత మోగుతోంది. తాజాగా న్యూజిలాండ్ తరఫున వరల్డ్కప్లో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు నమోదైంది. న్యూజిలాండ్ బ్యాటర్ రచిన్ రవీంద్ర శనివారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో కేవలం 77 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ప్రపంచకప్ క్రికెట్లో న్యూజిలాండ్ తరఫున ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ. దీనికంటే ముందు ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు కూడా రచిన్ రవీంద్ర పేరిటనే ఉన్నది. ఇదే ప్రపంచకప్లో ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో రచిన్ రవీంద్ర 82 బంతుల్లో సెంచరీ కొట్టాడు. ఇప్పుడు తన రికార్డును తనే బద్దలు కొట్టాడు.

## న్యూజిలాండ్‌పై అత్యధిక స్కోర్ రికార్డును బ్రేక్ చేసిన ఆస్ట్రేలియా



న్యూఢిల్లీ: న్యూజిలాండ్ అత్యధిక స్కోర్ రికార్డును ఆస్ట్రేలియా బ్రేక్ చేసింది. వన్డే క్రికెట్ ప్రపంచకప్– 2023లో భాగంగా హిమాచల్ప్రదేశ్లోని ధర్మశాలలో ఆస్ట్రేలియా–న్యూజిలాండ్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా టీమ్ 49.2 ఓవర్లలో 388 పరుగులు భారీ స్కోర్ చేసి ఆలౌట్ అయ్యింది. ప్రత్యర్థి జట్టు న్యూజిలాండ్కు 389 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే, న్యూజిలాండ్ టీపై 388 పరుగులు చేయడం ఆస్ట్రేలియా జట్టుకు ఇదే తొలిసారి. గతంలో 2016 డిసెంబర్ 6న కాన్బెర్రాలో జరిగిన వన్డే మ్యాచ్లో ఆస్ట్రేలియా జట్టు న్యూజిలాండ్పై 5 వికెట్లు నష్టపోయి 378 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇప్పుడు ఏకంగా 388 పరుగులు చేయడం ద్వారా ఆ రికార్డును బ్రేక్ చేసింది.

---

మనం సినిమా
manamcinema

# అలేఖ్య హారికకు బంపర్ ఆఫర్



## రాధిక చీర సెంటిమెంట్..



డీజే టిల్లుతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఫుల్ క్రేజ్ సంపాదించుకుంది హీరోయిన్ నేహా శెట్టి. ఇటీవలే బెదురులంక 2012 తో మరో హిట్ ఖాతాలో వేసుకుంది ఈ బ్యూటీ. కానీ ఈ మూవీ అంతగా జనాల్లోకి మాత్రం వెళ్లలేకపోయింది. ఆ తర్వాత రూల్స్ రంజాన్లో నటించిన ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. దీంతో నేహా ఖాతాలో మరో డిజాస్టర్ చేరింది. కానీ ముద్దుగుమ్మకు మాత్రం అవకాశాలు తగ్గడం లేదు. బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటుంది. ప్రస్తుతం విశ్వక్ సేన్ జోడిగా గ్యాంగ్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన సాంగ్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో నేహా మరింత అందంగా కనిపించనున్నట్లు పోస్టర్స్ చూస్తే అర్థమవుతుంది. అయితే నెట్టింట ఎప్పుడూ యాక్టివ్గా ఉండే నేహా.. ఇప్పుడు చీరకట్టులో మంత్రముగ్దులను చేస్తోంది. చాలా మంది హీరోయిన్స్ మోడ్రన్ దుస్తుల్లో మెస్మరైజ్ చేస్తుంటారు. కానీ నేహా మాత్రం చీరలోనే మ్యాజిక్ చేస్తుంటుంది. ఇప్పటివరకు ఆమె ఎక్కువగా చీరల్లో ఫోటోషూట్స్ చేసి నెట్టింట షేర్ చేస్తుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా మరోసారి చీరకట్టులో ఫోటోషూట్స్ చేసింది. ప్రస్తుతం అందమైన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. అందులో అమాయకపు చూపులతో మైమరపిస్తోంది నేహా. దీంతో నేహా లేటెస్ట్ ఫోటోస్ నెట్టింట హల్చల్ చేస్తున్నాయి.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న 'భగవంత్ కేసరి' టీం



నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్లో నటించిన చిత్రం భగవంత్ కేసరి. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించాడు. ఇక మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా వచ్చిన ఈ చిత్రం అక్టోబర్ 19న విడుదలై బాక్సాఫీస్ వద్ద పాజిటీవ్ టాక్తో స్క్రీనింగ్ అవుతోంది. వీరసింహారెడ్డి తరువాత బాలకృష్ణకు మళ్లీ సూపర్ హిట్ పడ్డట్టు ఇప్పటివరకు వచ్చిన రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇక ఈ సినిమా ఇచ్చిన జోష్తో ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ కనకదుర్గ అమ్మ వారిని భగవంత్ కేసరి టీం దర్శించుకుంది. చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్ శ్రీలీలా, భగవంత్ కేసరి టీం శనివారం ఉదయం అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఆశీర్వాదం అందించారు.

అలేఖ్య హారిక అంటే తెలుగు వారికి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నిజానికి అలేఖ్య హారిక అనే పేరు కంటే దేత్తడి హారిక అనే పేరుతోనే ఆమె ఎక్కువగా సోషల్ మీడియాలో ప్రేక్షకులందరికీ పరిచయమైంది. తెలంగాణ యాసలో యూట్యూబ్ వీడియోలు చేస్తూ పేరు తెచ్చుకున్న ఆమె ఏకంగా బిగ్ బాస్లోకి ఎంట్రీ ఇచ్చి ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకులందరికీ దృష్టిని ఆకర్షించింది. బిగ్ బాస్లో పాల్గొనడమే కాదు మంచి ఫాలోయింగ్ కూడా సంపాదించుకున్న ఆమె ఏకంగా టాప్ ఫైవ్ కంటెండర్స్లో ఒకరిగా నిలబడింది. ఆమెకు బిగ్ బాస్ కప్ కూడా వస్తుందేమో అని అందరూ అనుకున్నారు కానీ చివరికి ఆమెకు ఆ అవకాశం అయితే దక్కలేదు కానీ మంచి గుర్తింపు అయితే దక్కింది. అయితే బిగ్ బాస్ తర్వాత ఆమె హీరోయిన్గా మారుతుంది మంచి సినీ అవకాశాలు వస్తాయని అందరూ అనుకున్నారు.కానీ అది ఏ మాత్రం వర్కౌట్ అవ్వలేదు. ఆమె నక్క తోక తక్కిందో ఏమో తెలియదు కానీ ఒక బంపర్ ఆఫర్ మాత్రం తగిలింది. సంతోష్ శోభన్ హీరోగా బేబీ సినిమా నిర్మాత ఎస్కేఎన్, దర్శకుడు సాయి రాజేష్ నిర్మాతలుగా ఒక సినిమా తెరకెక్కుతోంది. ఆ సినిమాలోనే అలేఖ్య హారిక హీరోయిన్గా ఎంపికైనట్టు తెలుస్తోంది. ఈ సినిమా ఓపెనింగ్ నేడు ఘనంగా జరగబోతోంది. బేబీ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న సాయి రాజేష్ తాను నిర్మాతగా మారి ఇప్పటికే ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా మరో సినిమా అనౌన్స్ చేశాడు. ఇప్పుడు అనూహ్యంగా సంతోష్ శోభన్ అలేఖ్య హారికలు ఇద్దరితో కలిసి సినిమా చేస్తూ ఉండటం హాట్ టాపిక్ అవుతుంది. ఈ సినిమా అయినా ఆమెకు కెరియర్లో ప్లస్ అవుతుందేమో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.